www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | శనివారం,సెప్టెంబర్19.2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:199 | పేజీలు: 8 | వెల: రూ.5/-

కడప జిల్లాకు కేంద్రం గుడ్ న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్ కడప జిల్లా పారిశ్రామిక ప్రగతికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక ప్రాంతాన్ని కడప బైపాస్‌కు అనుసంధానించేలా 4-లేన్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి రూ. 304.44 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వివరాలను వెల్లడించారు.ఈ ప్రాజెక్టులో భాగంగా 5.8 కిలోమీటర్ల పొడవున 'యాక్సెస్ కంట్రోల్డ్ హైవే'ను నిర్మించనున్నారు. ఇందులో ఒక ట్రంపెట్ ఇంటర్‌ఛేంజ్, రెండు భారీ వంతెనలు, నాలుగు వెహిక్యులర్ అండర్‌పాస్‌లను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ప్రస్తుతం ఉన్న కడప బైపాస్‌ను కూడా పటిష్ఠమైన షోల్డర్స్‌తో అభివృద్ధి చేయనున్నారు. ఈ చర్యల వల్ల పారిశ్రామిక ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడి, వాహనాల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.



మరో 9 లక్షల ఇళ్లను
కేటాయించండి
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



- మొదటి విడతలో 2 లక్షల ఇళ్లను కేటాయించారు
- కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం()లో భాగంగా రాష్ట్ర డిమాండ్‌కు అనుగుణంగా 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి(విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని గత జూలైలో వినతిపత్రం అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. మొదటి విడతగా రాష్ట్రానికి 2 లక్షల ఇండ్లను కేటాయించినందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ప్రపంచ పటాలు పరిశీలించండివ్యవసాయ రంగంలో ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు.

ప్రజాస్వామ్యబద్ధంగా
అసెంబ్లీ
'దానం' అంశంపై కోర్టు కాపీ వచ్చాక స్పందిస్తాం

- సభను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్లాన్
- స్పీకర్‌ను దూషించడం బాధ కలిగించింది
- 105 మంది సభ్యులకు మాట్లాడే ఛాన్స్
- సభకు రావాలన్న చిత్తశుద్ధి బీఆర్ఎస్‌కు లేదు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

అసెంబ్లీ సమావేశాలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించామని, అన్ని పార్టీల సభ్యులకు మాట్లాడే అవకాశం ఇచ్చామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంపై సభలో విస్తృతంగా చర్చ జరిగిందన్నారు. శుక్రవారం ఆయన సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ సభ్యులే సభా కార్యకలాపాలను అడ్డుకునేందుకు ప్రయత్నిం చారని విమర్శించారు. సభ నియమావళిని ఉల్లంఘిస్తే స్పీకర్ సస్పెండ్ చేస్తారని తెలిసి కూడా నినాదాలతో కూడిన బ్లాక్ టీషర్టులు(ధరించి వచ్చారని పేర్కొన్నారు. పోడియం వద్దకు వెళ్లి ఆందోళనకు దిగారని, స్పీకర్ అప్పీల్ చేసినప్పటికీ సభలో ఉండొద్దన్న ఉద్దేశంతోనే సభ కార్యకలాపాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ స్పీకర్‌ను దూషించడం బాధ కలిగించిందన్నారుమొత్తం ఎనిమిది రోజులు 51. 52 గంటలు సభ జరిగింది. 50 ప్రశ్నలకు సమాధానాలు వచ్చాయి. 86 మంది సభ్యులు సప్లమెంటరీ ప్రశ్నలు అడిగారు. 105 మంది సభ్యులు సభలో వివిధ అంశాలపైన మాట్లాడారు. ఇద్దరు మంత్రులు స్టేట్‌మెంట్ ఇచ్చారు. నాలుగు బిల్లులను పాస్ చేసుకున్నాం. నాలుగు అంశాలపైన స్వల్పకాలిక చర్చ సభలో జరిగింది. పలు బిల్లులను ఆమోదించుకున్నాం' అని మంత్రి వెల్లడించారు.

22 ఏపై సమగ్ర వివరణ ఇచ్చాం..

22-ఏ నిషేధిత భూములపై ప్రతిపక్షం చేసిన రాద్ధాంతం పైన సీఎం రేవంత్‌రెడ్డి(, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు సమగ్రంగా వివరణ ఇచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం హైపవర్ ఆఫీషియల్ కమిటీ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఎల్ నినో పరిస్థితులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారని తెలిపారు.ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి వారి అనుభవంతో సలహాలు, సూచనలు ఇస్తారని భావించామని, సభకు రమ్మని వారికి విజ్ఞప్తి చేశామని స్పష్టం చేశారు. మహిళా పోలీసులు, పోలీసులపైన బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుతో స్పీకర్ తీవ్ర మనస్తాపం చెందారని, అయినా సభను హుందాగా నడిపించారంటూ వారికి ధన్యవాదాలు తెలిపారు.

కేసులకు భయపడేది లేదు

- వెయ్యి కోట్లు ఇస్తే ఎక్కడంటే అక్కడ సంతకం పెడ్తా
- మిగిలిన రూ. 99 వేల కోట్లు పేదలకు పంచండి
- బీఆర్ఎస్‌ను టార్గెట్ చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



తెలంగాణలో
మళ్లీ వానలు

- బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా పెరగనున్న వానలు
- ములుగు, ఖమ్మం సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



టీజీఎస్ఆర్టీసీలో
ఎన్నికల నగారా

- అక్టోబర్ 9న పోలింగ్, 17న ఓట్ల లెక్కింపు
- విడుదలైన ఆర్టీసీ ఎన్నికల పూర్తి షెడ్యూల్

ఎమ్మెల్యేగా అనర్హత..
ఖైరతాబాద్ సీటు ఖాళీ
2023లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడింది. ఆయన ఎమ్మెల్యేగా కొనసాగడం చెల్లదంటూ రాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత అమలులోకి వచ్చినట్లు పరిగణించాలని తేల్చిచెప్పింది. ఖైరతాబాద్ సీటు ఖాళీ అయిందంటూ ఇ టు అసెంబ్లీ స్పీకర్ కార్యాలయానికి, అటు ఎన్నికల సం ఘానికి సమాచారం ఇచ్చి ంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫామ్‌తో పోటీ చేసి గెలిచిన దానం.. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నిక)ల్లో కా ంగ్రెస్ బీఫామ్‌పై సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు.



సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం

- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్
- కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ



భూములపై పూర్తి
ఆధారాలు ఉన్నాయి

- కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి
- 2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య



హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ లా ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్య త్యాసాలు బయటపడితే ఆయనకు నో టీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మ ంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశా రు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూ పించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిల దీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లి ంచిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మా ర్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు.

కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి



మొదటి పేజి తరువాయి

ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం

మొదటి పేజి తరువాయి

సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని కేసీఆర్ కుటుంబంతో సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ఈ డ్రామాలకు తెరలేపిందని, కేసీఆర్‌తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు.కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కాదనే విషయం స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే బాటలో పయనిస్తూ పరస్పర ఆరోపణలతో కాలయాపన చేస్తున్నాయని, ఈ భూదోపిడీపై త్వరలోనే బీజేపీ ఆధ్వర్యంలో 'దండయాత్ర' చేపడతామని హెచ్చరించారు. ఆక్రమిత భూముల్లో కాషాయ జెండాలు పాతి పేదలకు పంచుతామని స్పష్టం చేసిన బండి సంజయ్, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే రెండు పార్టీల అవినీతి, భూఆక్రమణలపై కఠిన విచారణ జరిపిస్తామని చెప్పారు.

టీజీఎస్ఆర్టీసీలో ఎన్నికల నగారా

మొదటి పేజి తరువాయి

2016లో చివరిసారిగా జరిగిన ఎన్నికలు

కార్మికుల వేతనాలపై చర్చించే అధికారం గుర్తింపు సంఘానికే

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కార్మికులు ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ ఎట్టకేలకు విడుదలైంది. ఈ ఎన్నికల నిర్వహణ కోసం కార్మిక సంఘాలు దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో, యాజమాన్యం ఎట్టకేలకు తేదీలను ఖరారు చేసింది. అక్టోబర్ 9న పోలింగ్ నిర్వహించి, అక్టోబర్ 17న ఫలితాలను వెల్లడించనున్నారు.ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 21 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆర్టీసీలో చివరిసారిగా 2016 జులై 19న గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. వాస్తవానికి 2018లోనే ఈ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రభుత్వం వీటిని జరపలేదు. దీంతో కార్మికుల నిరీక్షణ సుదీర్ఘంగా కొనసాగింది.ఈ ఎన్నికల్లో విజయం సాధించి గుర్తింపు పొందే సంఘానికే కార్మికుల వేతనాలు, బోనస్‌లు, డీఏ, సర్వీస్ నిబంధనల వంటి కీలక అంశాలపై యాజమాన్యంతో మరియు ప్రభుత్వంతో అధికారికంగా చర్చలు జరిపే హక్కు ఉంటుంది. అందుకే ఈ ఎన్నికలను కార్మిక సంఘాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నాయి.రాష్ట్ర, రీజనల్ స్థాయిలకు వేర్వేరు బ్యాలెట్ పత్రాలతో ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. రీజనల్ స్థాయిలో ఆఫీసర్ హోదాలో ఉన్నవారు మినహా, మిగిలిన కార్మికులు, ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తాజా షెడ్యూల్ విడుదలవడంతో ఆర్టీసీలో ఎన్నికల సందడి మొదలైంది.

తెలంగాణలో మళ్లీ వానలు

మొదటి పేజి తరువాయి



వర్షాల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) చల్లటి కబురు అందించింది. రాష్ట్రంలో నేటి (19వ తేదీ) నుంచి 24వ తేదీ వరకు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.బంగాళాఖాతంలో సెప్టెంబర్ 19 సాయంత్రం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ హైదరాబాద్ కేంద్రం తెలిపింది. ఇది క్రమంగా బలపడి దక్షిణ ఒడిశా–ఉత్తర ఆంధ్ర తీరాల వైపు కదులుతుందని, దీని ప్రభావంతో తెలంగాణలో వర్షాలు పుంజుకుంటాయని అంచనా వేసింది.ఈ వానాకాలంలో ఇప్పటివరకు రాష్ట్రంలో సాధారణం కన్నా 19 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ కొత్త అల్పపీడనంతో ఆ లోటు కొంతవరకు భర్తీ అయ్యే అవకాశం కనిపిస్తోంది. నేడు, రేపు.. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, మెదక్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తర్వాతి రోజుల్లో ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్ సహా మరిన్ని జిల్లాలకు ఈ హెచ్చరికలు వర్తించనున్నాయి.హైదరాబాద్ నగరంలోనూ సాయంత్రం లేదా రాత్రి వేళల్లో ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. రుతుపవనాల తిరోగమనం ఆలస్యమయ్యే సూచనలు ఉన్నాయని, అక్టోబర్ రెండో వారం వరకు వర్షాలు కొనసాగవచ్చని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ

మొదటి పేజి తరువాయి

2 ఏపై సమగ్ర వివరణ ఇచ్చాం..

22-ఏ నిషేధిత భూములపై ప్రతిపక్షం చేసిన రాద్ధాంతం పైన సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి(ప్రజలకు సమగ్రంగా వివరణ ఇచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం హైపవర్ ఆఫీషియల్ కమిటీ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఎల్ నినో పరిస్థితులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారని తెలిపారు.ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి వారి అనుభవంతో సలహాలు, సూచనలు ఇస్తారని భావించామని, సభకు రమ్మని వారికి విజ్ఞప్తి చేశామని స్పష్టం చేశారు. మహిళా పోలీసులు, పోలీసులపైన బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుతో స్పీకర్ తీవ్ర మనస్తాపం చెందారని, అయినా సభను హుందాగా నడిపించారంటూ వారికి ధన్యవాదాలు తెలిపారు.గౌరవప్రదమైన సభను మాక్ అసెంబ్లీతో హాస్యాస్పదం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల భూ వ్యవహారాల్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చినందునే కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు క్షేత్ర పరిశీలనకు వెళ్లారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తామనే భ్రమలో బీఆర్ఎస్ ఉందని, సాధ్యమయ్యేది కాదని శ్రీధర్‌బాబు విమర్శించారు.

సభకు రావాలన్న చిత్తశుద్ధి బీఆర్ఎస్‌కు లేదు

'అసెంబ్లీని రెండు నెలలు జరపాలని మాట్లాడిన కేటీఆర్.. కనీసం తమ పైన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరలేదు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలన్న చిత్తశుద్ధి కూడా వాళ్లకు లేదు. బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తన గత సమావేశాల్లో మాదిరిగానే ఉంది. వారి తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు అనేక విషయాలను సభలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు బీఆర్ఎస్ నేతలు ఇప్పటివరకు సమాధానం చెప్పలేదు. ప్రభుత్వమే ముందుకు వచ్చి 22-ఏ అంశంపై సభలో చర్చ చేపట్టింది. 22-ఏ పైన హైపవర్ ఆఫీషియల్ కమిటీ వేశాం. కమిటీ పరిశీలన తర్వాత నిర్ణయం ఉంటుంది. ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పు కాపీ వచ్చాక అధికారికంగా స్పందిస్తాం' అని మంత్రి పేర్కొన్నారు

కేసులకు భయపడేది లేదు

మొదటి పేజి తరువాయి

కేసీఆర్ కుటుంబం రూ. లక్ష కోట్లు సంపాదించిందని రేవంత్‌రెడ్డి) చెబుతున్నారని, ఆయన మాటలే నిజమయితే తమ ఆస్తులన్నీ తీసుకుని రూ. వెయ్యి కోట్లు ఇవ్వాలని.. ఎక్కడ సంతకం పెట్టమంటే అక్కడ పెడతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశా రు. మిగిలిన రూ. 99 వేల కోట్లను పేదల బ్యాంకు ఖాతాల్లో వేయాలని సవాల్ విసిరారు. ఎన్నికల మేనిఫెస్టో), ప్రజలకు ఇచ్చి న హామీల అమలుపై దృష్టి పెట్టకుండా బీఆర్ఎస్ నాయకత్వాన్ని, పార్టీ నేతలను టార్గెట్ చేసి ఇబ్బందులకు గురిచేయడమే కాంగ్రెస్ లక్ష్యంగా మారిందని ఆరోపించారు.ఫార్ములా ఈ-రేస్ కేసులో శుక్రవారం నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు()లో విచారణకు హాజరైన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు కొల్లగొట్టిందంటూ సీఎం రేవంత్ చేస్తున్న ఆరోపణలపై తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, హైదరాబాద్‌ను అంతర్జాతీయస్థాయిలో అభివృద్ధి చేయడం కోసం గతంలో తాము ప్రయత్నించామని పేర్కొన్నారు. అయితే తమపై కేసులు పెట్టి



రాజకీయంగా వేధిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం తన మేనిఫెస్టో అమలుపై సమాధానం చెప్పాల్సిన సమయంలో బీఆర్ఎస్ నేతలపై కేసులు, ఆరోపణలతో రాజకీయాలను పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు. కేసీఆర్ భూముల విషయంలోనూ సీఎం రేవంత్‌రెడ్డి గతంలో చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ.. హైదరాబాద్‌కు సుమారు 70 కిలోమీటర్ల దూరంలో అప్పట్లో ఎకరాకు రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ భూములు కొనుగోలు చేశారని తెలిపారు. అయితే కేసీఆర్ వెయ్యి ఎకరాలు దోచుకున్నారంటూ గతంలో ప్రచారం చేశారని, ఇప్పుడు అసెంబ్లీలో 67 ఎకరాలే ఉన్నాయని చెప్పారని, మరి ఈ తప్పుడు ప్రచారం ఎందుకు? అని ప్రశ్నించారు.ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని ఇబ్బందులు సృష్టించినా బీఆర్ఎస్ నాయకత్వాన్ని ఏమీ చేయలేరని స్పష్టంచేశారు. ప్రభుత్వం పెట్టే కేసులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ నేతలను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు.

హామీలపై పక్కదారి పట్టించేందుకే..

కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలు విషయంలో, 22 ఏ భూముల అంశంలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్ ఆరోపణల్లో విషం తప్ప విషయం లేదన్నారు. ఒక్కటంటే ఒక్క శాతం నిజం లేదని తెలిసినా ఎందుకీ కుప్పిగంతులు? అని ప్రశ్నించారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం జరిగిందంటూ ఇలాగే దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. అందులో ఒక్క పైసా అవినీతిని కూడా నిరూపించలేకపోయారని అన్నారు.

ఎమ్మెల్యేగా అనర్హత.. ఖైరతాబాద్ సీటు ఖాళీ

మొదటి పేజి తరువాయి

విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొయినుద్దీన్ ధర్మా సనం ఆగస్టు 21న తీర్పును రిజర్వు చేసింది. శు క్రవారం జడ్జిమెంట్‌ను వెలువరించింది. ఎంపీగా పోటీ చేసిన 2024 ఏప్రిల్ 23 నుంచే దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవిని కోల్పోయారని, అప్పటి నుంచే డిస్‌క్వాలిఫై అయినట్లు గుర్తించాల్సి ఉంటుందని న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్‌తోపాటు పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిపై వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు గతంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలు పిటిషన్లు పెట్టుకున్నారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. దశల వారీగా విచారణ జరిపిన స్పీకర్ ట్రిబ్యునల్.. పార్టీ మారినట్లు ఆధారాలు లేవంటూ క్లీన్ చీట్ ఇచ్చింది. దానం నాగేందర్ విషయంలోనూ ఇదే విషయం తేల్చిచెప్పూ ఈ ఏడాది మార్చి 11న తీర్పు వెలువరించిందిబీఆర్ఎస్, బీజేపీ నేతల అభ్యర్థనలను కొట్టివేసింది. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితోపాటు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విడివిడిగా హైకోర్టును ఆశ్రయించారు. వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఆధారాలు ఉన్నాయని, వాటిని స్పీకర్‌కు అందజేసినా వాటిని పరిగణనలోకి తీసుకోకుండా తీర్పు వెలువరించారని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు.2023 డిసెంబర్‌లో ఖైరాతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరఫు పోటీ చేసి ఎమ్మెల్యేగా దానం గెలిచారని, ఆ తర్వాత 2024 మార్చిలో కాంగ్రెస్‌లో చేరారని, 2024 ఏప్రిల్‌లో కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారని ప్రస్తావించారు. వీటిని విచారించిన సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ బెంచ్.. స్పీకర్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని తప్పుబట్టింది. ఆ ట్రిబ్యునల్ తీర్పును నిలిపివేస్తూ శు క్రవారం తీర్పు ఇచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 191 (2), సంబంధిత చట్టంలోని పేరా 211ఏ ప్రకారం 2024 ఏప్రిల్ 23 నుంచి శాసనసభ సభ్యత్వానికి దానం నాగేందర్ అనర్హుడని న్యాయస్థానం తేల్చిచెప్పిందికాగా, ఈ ఆర్డర్‌పై స్టే విధించాలంటూ దానం నాగేందర్ తరఫున అడ్వకేట్లు అభ్యర్థించారు. ఇప్పటికిప్పుడు ఎమ్మెల్యేగా తొలగిస్తే నియోజకవర్గంలో ఇబ్బందులు ఎదురవుతాయని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఉత్వర్వులు కొంతకాలం అమలులోకి రాకుండా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పీలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. వారి అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది.

మరో 9 లక్షల ఇళ్లను కేటాయించండి

మొదటి పేజి తరువాయి

కేంద్ర మంత్రి శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి(తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులు కలిశారు. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంపై కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని, ఎల్ నినో నేపథ్యంలో తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని సీఎం వివరించారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబి య్యాన్ని అందిస్తున్నామని, సన్న వడ్లకు క్విం టాకు రూ.500 బోనస్ అందించి రైతులను ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. ఎల్ నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులకు ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పం డ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు



చేస్తున్నామన్నారు. పంట మార్పిడిపై రైతులను ప్రభుత్వం సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి కేంద్ర కోరారు.

దానం తర్వాత గాంధీ వంతేనా?.. శేరిలింగంపల్లిలో ఉప ఎన్నిక వస్తుందన్న రవీందర్ యాదవ్

- దానం నాగేందర్‌పై అనర్హత వేటు నేపథ్యంలో శేరిలింగంపల్లి రాజకీయాలపై చర్చ
- అరికెపూడి గాంధీ విషయంలోనూ ఇదే పరిణామం ఎదురవుతుందన్న చిర్రా రవీందర్ యాదవ్
- పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారంటూ కాంగ్రెస్‌పై విమర్శలు

సామాన్యుడి అస్త్రం / శేరిలింగంపల్లి :

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేయడంతో ఇప్పుడు శేరిలింగంపల్లి రాజకీయాలపైనా చర్చ మొదలైంది. బీఆర్ఎస్ తరపున గెలిచి అనంతరం కాంగ్రెస్ వైపు వెళ్లిన ఎమ్మెల్యేలపై కొనసాగుతున్న అనర్హత వివాదాల నేపథ్యంలో.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ విషయంలోనూ ఇదే తరహా పరిణామం ఎదురవుతుందని ఉద్యమ నాయకుడు చిర్రా రవీందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. గాంధీపై అనర్హత వేటు పడితే శేరిలింగంపల్లిలో ఉప ఎన్నికకు పరిస్థితులు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు.

దానం విషయంలో స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టిన హైకోర్టు

2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన దానం నాగేందర్ అనంతరం కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఆయనపై దాఖలైన అనర్హత పిటిషన్లను అసెంబ్లీ స్పీకర్ తిరస్కరించగా, ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన కేసుల్లో తెలంగాణ హైకోర్టు తాజాగా కీలక తీర్పు ఇచ్చింది.దానం నాగేందర్‌ను ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించడంతో పాటు ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులను అసెంబ్లీ స్పీకర్, ఎన్నికల సంఘం తదితర సంబంధిత అధికారులకు పంపించాలని ఆదేశించింది.

'ప్రజల తీర్పును పక్కనపెడితే ఇదే పరిణామం'

హైకోర్టు తీర్పుపై స్పందించిన చిర్రా రవీందర్ యాదవ్.. ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తర్వాత పార్టీ మారడం వారి తీర్పును గౌరవించకపోవడమేనని వ్యాఖ్యానించారు. దానం నాగేందర్ వ్యవహారంలో వచ్చిన తీర్పు పార్టీ ఫిరాయింపుల అంశంలో కీలక పరిణామమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తమవైపు తీసుకోవడం ద్వారా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందని ఆయన ఆరోపించారు. దానం నాగేందర్‌పై వచ్చిన తీర్పును కాంగ్రెస్‌కు రాజకీయ ఎదురుదెబ్బగా ఆయన అభివర్ణించారు.

'గాంధీ విషయంలోనూ అదే జరుగుతుంది'

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వ్యవహారాన్ని ప్రస్తావించిన రవీందర్ యాదవ్.. ఆయన విషయంలోనూ అనర్హత వేటు పడుతుందని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అదే జరిగితే శేరిలింగంపల్లి అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నికకు పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు.అయితే



అరికెపూడి గాంధీపై అనర్హత లేదా శేరిలింగంపల్లిలో ఉప ఎన్నికకు సంబంధించి ఇప్పటివరకు తుది న్యాయ నిర్ణయం వెలువడలేదు. అందువల్ల రవీందర్ యాదవ్ చేసిన వ్యాఖ్య ప్రస్తుతం రాజకీయ అభిప్రాయంగానే చూడాల్సి ఉంది.

'అధికారం శాశ్వతం కాదు'

ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని రవీందర్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం మానుకుని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు."అధికారం శాశ్వతం కాదు.. ప్రజల తీర్పే అంతిమం. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం, చట్టాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి" అని చిర్రా రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.

జీవో 97పై విద్యార్థుల 'చలో ఇందిరాపార్క్'కు బ్రేక్



- వేల మంది తరలివచ్చే అవకాశముందంటూ అనుమతి నిరాకరణ.. ప్రభుత్వ తీరుపై పాలిటెక్నిక్ జేఏసీ ఆగ్రహం
- జీవో 97 రద్దు డిమాండ్‌తో తలపెట్టిన మహాధర్నాకు పోలీసుల అనుమతి నిరాకరణ
- 5--6 వేల మంది విద్యార్థులు తరలివస్తారన్న నిఘా సమాచారంతో నిర్ణయమని జేఏసీ ప్రకటన
- శాంతియుత నిరసనకూ అవకాశం ఇవ్వరా?.. మరో తేదీన ధర్నా నిర్వహిస్తామన్న ఎరవెల్లి జగన్

సామాన్యుడి అస్త్రం / సిటీ బ్యూరో :

జీవో 97పై కొంతకాలంగా కొనసాగుతున్న పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన మరో మలుపు తిరిగింది. జీవోను రద్దు చేయాలనే డిమాండ్‌తో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద సెప్టెంబర్ 18న నిర్వహించాలనుకున్న 'చలో ఇందిరాపార్క్' మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించినట్లు పాలిటెక్నిక్ జేఏసీ ప్రకటించింది. వేల సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చే అవకాశం ఉందన్న నిఘా సమాచారం, ట్రాఫిక్, శాంతిభద్రతల అంశాలను కారణాలుగా పేర్కొంటూ అనుమతి ఇవ్వలేదని జేఏసీ తెలిపింది.జీవో 97పై రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసనలు జరుగుతున్నాయి. ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల పరిపాలనా పునర్వ్యవస్థీకరణ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో అనుసంధానంపై విద్యార్థులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సెప్టెంబర్ 10న రాయదుర్గంలోనూ విద్యార్థులు రోడ్డుపై నిరసన చేపట్టి జీవోను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

5--6 వేల మంది వస్తారనే అంచనా

పాలిటెక్నిక్ జేఏసీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల నుంచి సుమారు 5 వేల నుంచి 6 వేల మంది విద్యార్థులు ఇందిరాపార్క్‌కు తరలివచ్చే అవకాశం ఉందని నిఘా వర్గాల సమాచారం. అంతమంది ఒకేచోట చేరితే ట్రాఫిక్‌తో పాటు శాంతిభద్రతల నిర్వహణలో సమస్యలు తలెత్తవచ్చనే కారణంతో పోలీసులు అనుమతి నిరాకరించినట్లు జేఏసీ పేర్కొంది.అయితే 5--6 వేల మంది వస్తారన్న అంచనా, అనుమతి నిరాకరణకు పేర్కొన్న నిర్దిష్ట కారణాలు జేఏసీ విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లోని వివరాలు. వీటిపై పోలీసు శాఖ నుంచి స్వతంత్రంగా లభించిన అధికారిక ఉత్తర్వు ఈ కథనం సిద్ధం చేసే సమయానికి అందుబాటులో లేదు.

'శాంతియుత ధర్నాకూ అనుమతి ఇవ్వరా?'

పోలీసుల నిర్ణయాన్ని పాలిటెక్నిక్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, ఐఖీ వ్యవస్థాపకుడు ఎరవెల్లి జగన్, జేఏసీ కన్వీనర్ జనార్ధన్ ఖండించారు. తాము శాంతియుతంగానే నిరసన చేపడతామని పోలీసు అధికారులకు పలుమార్లు తెలిపినప్పటికీ అనుమతి ఇవ్వకపోవడం సరికాదని వారు పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కరించాల్సిందిపోయి నిరసనకు అవకాశం లేకుండా చేయడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. జీవో 97ను వెనక్కి తీసుకునే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని, త్వరలోనే మరో తేదీ నిర్ణయించి ధర్నా చేపడతామని ప్రకటించారు.

జీవో 97పై ఎందుకీ వివాదం?

జీవో 97ను ప్రభుత్వం 2026 జూన్ 16న జారీ చేసింది. పాలిటెక్నిక్‌లను కమిషనరేట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నుంచి కమిషనరేట్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ పరిధిలోకి తీసుకువచ్చే పరిపాలనా పునర్వ్యవస్థీకరణ ఇందులో భాగమని ప్రభుత్వం తెలిపింది. ఈ మార్పులపై విద్యార్థులు, అధ్యాపకుల నుంచి అభ్యంతరాలు రావడంతో ప్రభుత్వం వివిధ వర్గాల ప్రతినిధులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు గత నెలలో ప్రకటించింది. మరోవైపు విద్యార్థుల విద్యా, ఉద్యోగ అవకాశాలకు రక్షణ ఉంటుందని, ఇజుజు కొనసాగుతుందని, ప్రభుత్వ ఉద్యోగుల హోదాకు ఇబ్బంది ఉండదని కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సెప్టెంబర్ 11న అసెంబ్లీలో తెలిపారు. అవసరమైన మార్పులు, చేర్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కూడా చెప్పారు. ఈ నేపథ్యంలో జీవోను పూర్తిగా రద్దు చేయాలన్న విద్యార్థి సంఘాల డిమాండ్ ఒకవైపు.. ఆందోళనలను పరిష్కరించేలా మార్పులు చేస్తామన్న ప్రభుత్వ వైఖరి మరోవైపు కొనసాగుతున్నాయి.

భైరుని చెరువు వద్ద నిమజ్జనానికి పక్కా బందోబస్తు

- ఏర్పాట్లను పరిశీలించిన కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటిరెడ్డి.. భద్రత, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి
- బాచుపల్లి భైరుని చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై పోలీసుల సమీక్ష
- బారికేడ్లు దాటి నీటిలోకి వెళ్లొద్దు.. పిల్లలు, వృద్ధులపై ప్రత్యేక జాగ్రత్త
- ట్రాఫిక్, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై సిబ్బందికి అధికారుల కీలక సూచనలు

సామాన్యుడి అస్త్రం / బాచుపల్లి :

గణనాథుల నిమజ్జనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో బాచుపల్లి భైరుని చెరువు వద్ద పోలీసులు ముందస్తుగా అప్రమత్తమయ్యారు. నిమజ్జనం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరిగేలా చేపట్టిన ఏర్పాట్లను కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి పరిశీలించారు. కుత్బుల్లాపూర్ డివిజన్ ఏసీపీ బాల గంగిరెడ్డి, బాచుపల్లి సీఐ దాలి నాయుడుతో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఏర్పాట్లు

నిమజ్జనం రోజున వివిధ ప్రాంతాల నుంచి గణేష్ విగ్రహాలతో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు





తీసుకోవాలని డీసీపీ సూచించారు. ముఖ్యంగా చెరువు వద్ద భద్రత, విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రాంతం, భక్తుల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు.ఒకేసారి అధిక సంఖ్యలో భక్తులు చెరువు వద్దకు చేరుకున్నా తొక్కిసలాటకు ఆస్కారం లేకుండా క్రౌడ్ మేనేజ్‌మెంట్ పక్కాగా ఉండాలని సిబ్బందికి సూచించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలు, సాధారణ ట్రాఫిక్ ఒకదానికొకటి అడ్డంకిగా మారకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు.

బారికేడ్లు దాటొద్దు

చెరువు వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను భక్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ దాటవద్దని పోలీసులు సూచించారు. ఉత్సాహంతో నీటికి మరీ దగ్గరగా వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులతో వచ్చే కుటుంబాలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.పోలీసులు సూచించిన ప్రాంతాలు, మార్గాలనే వినియోగించాలని.. నిమజ్జన సమయంలో విధుల్లో ఉండే పోలీసు సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్‌పై ప్రత్యేక నిఘా

నిమజ్జన ఊరేగింపులతో బాచుపల్లి పరిసరాల్లో వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో ట్రాఫిక్ నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో వాహనాల క్రమబద్ధీకరణ, రాకపోకల నియంత్రణ చేపట్టి సాధారణ ప్రజలకు వీలైనంత వరకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి చెప్పారు.వాహనదారులు కూడా పోలీసుల ట్రాఫిక్ సూచనలు, ఆంక్షలను పాటించాలని కోరారు. తొందరపడి ప్రత్యామ్నాయ మార్గాల్లోకి వెళ్లడం, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

భక్తి ఉండాలి.. భద్రతా అంతే ముఖ్యం

గణేష్ నిమజ్జనం ఉత్సాహంగా జరుపుకోవడంతోపాటు ప్రతి ఒక్కరూ తమ భద్రతను దృష్టిలో పెట్టుకోవాలని పోలీసులు సూచించారు. నిర్వాహకులు, భక్తులు పోలీసు యంత్రాంగానికి సహకరిస్తే నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు.బాచుపల్లి ప్రజలకు పోలీసుల తరపున సురక్షితమైన, ప్రశాంతమైన, భక్తిశ్రద్ధలతో కూడిన గణేష్ నిమజ్జన వేడుకల శు భాకాంక్షలు తెలిపారు.

లైసెన్స్ లేకుండానే మందుల దందా.. గడువు ముగిసిన ఔషధాలూ అమ్మకానికే!

- ముషీరాబాద్‌లో మహావీర్ మెడికల్స్‌పై టీజీ సేఫ్ దాడి
- డ్రగ్ లైసెన్స్ లేకుండానే మెడికల్ షాప్ నిర్వహిస్తున్నట్లు అధికారుల గుర్తింపు
- యాంటీబయాటిక్స్ సహా 32 రకాల మందులు స్వాధీనం.. గడువు ముగిసిన ఔషధాలూ గుర్తింపు
- లైసెన్స్ లేని దుకాణాలకు మందులు సరఫరా చేసే డీలర్లపైనా చర్యలు తప్పవని హెచ్చరిక

సామాన్యుడి అస్త్రం / ముషీరాబాద్ :

ప్రజల ప్రాణాలతో ముడిపడిన మందుల విక్రయంలో నిబంధనలు గాలికొదిలినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ మెడికల్ షాప్‌పై అధికారులు కొరడా ఝుళిపించారు. హైదరాబాద్ ముషీరాబాద్‌లోని బాకారంలో చెల్లుబాటు అయ్యే డ్రగ్ లైసెన్స్ లేకుండానే మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్) డ్రగ్స్ విభాగం అధికారులు శుక్రవారం మహావీర్ మెడికల్స్‌పై దాడి చేశారు.తనిఖీల్లో జయేష్ అరవింద్ జైన్ అనే వ్యక్తి చెల్లుబాటు అయ్యే డ్రగ్ లైసెన్స్ లేకుండానే మెడికల్ షాప్‌ను నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దుకాణంలో పెద్ద మొత్తంలో మందులను విక్రయించేందుకు నిల్వ ఉంచినట్లు తనిఖీల్లో వెల్లడైంది.

గడువు ముగిసిన మందులూ స్టాక్‌లోనే..

అధికారుల తనిఖీల్లో యాంటీబయాటిక్స్, అధిక రక్తపోటుకు ఉపయోగించే మందులు, యాంటీఫంగల్ ఔషధాలు, నొప్పి నివారణ మందులతో పాటు ఇతర రకాల ఔషధాలు బయటపడ్డాయి. మరింత ఆందోళన కలిగించేలా గడువు ముగిసిన మందులు కూడా అక్కడ ఉన్నట్లు అధికారులు గుర్తించారు.మొత్తంగా 32 రకాల ఔషధాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో కొన్ని నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించారు. విశ్లేషణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు వెల్లడించారు.

మందులు ఎక్కడి నుంచి వచ్చాయి?

డ్రగ్ లైసెన్స్ లేకుండానే దుకాణం నడుస్తుంటే అంత పెద్ద మొత్తంలో మందులు అక్కడికి ఎలా చేరాయన్న ప్రశ్న కూడా తెరపైకి వస్తోంది. ఈ నేపథ్యంలో లైసెన్స్ లేని మెడికల్ షాపులకు మందులు సరఫరా చేసే హోల్సేలర్స్ , డీలర్స్ పైనా చర్యలు తీసుకుంటామని టీజీ సేఫ్ హెచ్చరించింది.మందులను సరఫరా చేసే ముందు సంబంధిత మెడికల్ షాపునకు చెల్లుబాటు అయ్యే డ్రగ్ లైసెన్స్ ఉందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని డీలర్లకు అధికారులు సూచించారు.

ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం

డ్రగ్ లైసెన్స్ లేకుండా విక్రయాల కోసం మందులను నిల్వ చేయడం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ ప్రకారం నేరమని టీజీ సేఫ్టీ పేర్కొంది. ఉల్లంఘన స్వభావం, వర్తించే నిబంధనల ఆధారంగా దోషిగా తేలిన వారికి ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ఈ వ్యవహారంపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. స్వాధీనం చేసుకున్న మందుల నమూనాల పరీక్షలు పూర్తయిన అనంతరం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు టీజీ సేఫ్ తెలిపింది.

అనుమానం ఉంటే ఫిర్యాదు చేయండి

అనుమతి లేకుండా మందుల విక్రయం, నకిలీ లేదా అనుమానాస్పద



ఔషధాల నిల్వ వంటి కార్యకలాపాలు ప్రజల దృష్టికి వస్తే టీజీ సేఫ్ డ్రగ్స్ వింగ్ టోల్‌ఫ్రీ నంబర్ 1800-599-6969కు సమాచారం అందించాలని అధికారులు కోరారు. పని దినాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ సేవ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

తాగునీటికే ప్రాధాన్యం



ఆ తర్వాత సాగునీటికి ఆలోచన చేస్తాం

ఎల్ నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

రాష్ట్రంలో కరువు తీవ్రతకు.. గత ప్రభుత్వ వైఫల్యాలతో పాటు ఎల్ నినో ప్రభావం కూడా ఉంది

రాష్ట్రంలో 44 వేల చెరువులకు గాను.. కేవలం 40% చెరువుల్లోనే కొంతమేర నీరు

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

అసెంబ్లీలో ఎల్ నినోపై స్వల్పకాలిక చర్చలో మాట్లాడిన మంత్రి

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

రాష్ట్రంలో కరువు తీవ్రతకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనా() వైఫల్యాలతోపాటు ఎల్ నినో ప్రభావం కారణమని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సమయంలో రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని, అన్నదాత) ఒంటరిగా వదల మని మంత్రి తెలిపారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని, ఆ తర్వాత సాగునీటి విషయంలో నిర్ణయాలుంటాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టంచేశారు ఎల్ నీనోపై శుక్రవారం అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చ లో మంత్రి మాట్లాడారు. 'ఎల్ నినో తీవ్రతపై ముందుగానే రైతులకు అవగాహన కల్పించాం. వర్షపాతం తగ్గే అవకాశం, సాగునీటి) కొరతపై అన్నదాతలను అప్రమత్తం చేశాం. రైతులు నష్టపోకుండా పంటల ఎంపికపై ముందస్తు సూచనలు ఇచ్చాం. ఆయకట్టు వారీగా నీటి లభ్యతపై ఖచ్చితమైన సమాచారం అందిస్తున్నాం. ప్రతి మంగళవారం రైతు నేస్తం ద్వారా జలాశయాల పరిస్థితిని వివరిస్తున్నాం. నీరు సరిపోని చోట పంటలు వేయ మని చెప్పడం బాధ్యతారాహిత్యం.ప్రజల తాగునీటికే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుంది. తాగునీటి అవసరాలు తీర్చిన తరువాతే మిగులు జలాలను సాగుకు విడుదల చేస్తాం. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే నీటి నిల్వలను పరిరక్షిస్తున్నాం. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నీటి బడ్జెట్ అమలు చేస్తున్నాం' అని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ.. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల(ఫ్రిస్ట్రుతీయబఱు ఘ్రిస్ట్రుతీ గ్రాతీశీయవష్) నుంచి మనమే ఎక్కువ నీటిని తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని జలాశయాల నిల్వలు, కొత్త ప్రవాహాలను పది రోజులకోసారి సమీక్షిస్తున్నట్లు తెలిపారు.'శ్రీశైలంలో వినియోగానికి యోగ్య మైన నీరు గత ఏడాది 153.56 టీఎంసీలు.. ప్రస్తుతం 61.65 టీఎంసీలే ఉన్నాయి. నాగార్జునసాగర్‌లో గత సంవత్సరం 174.25 టీఎంసీలు.. ఈసారి 44.89 టీఎంసీలే అందుబాలో ఉన్నాయి. జలశయాల్లో కనిపించే మొత్తం నీరు సాగుకు అందుబాటులో ఉన్నట్లు కాదు. రాష్ట్రంలోని 44,034 చెరువుల్లో 40 శాతం పావు సామర్థ్యం కన్నా తక్కువగా నిండాయి. వాస్తవాలను దాచకుండా నీటి పరిస్థితిని ప్రజల ముం దు ఉంచుతున్నాం' అని ఉత్తమ్ తెలిపారు.

కృష్ణా, గోదావరి జలాల్లో ఒక్క చుక్కనూ వదులుకోం..

కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటాను సాధించి తీరుతామని మంత్రి తెలిపారు. కృష్ణా జలాల కోసం ట్రిబ్యునల్, కేఆ ర్ఎంబీ, కేంద్రం వద్ద బలంగా వాదిస్తున్నామని, పొరుగు రాష్ట్రానికి నీరు వదిలేస్తున్నా మన్న ప్రచారం నిరాధారమన్నారు. 'కృష్ణా జలాల్లో 66:34 తాత్కాలిక నిష్పత్తిని శాశ్వత హక్కుగా అంగీకరించలేదు. కృష్ణా జలాల్లో 50:50 పంపిణీ కోసం తెలంగాణ పట్టుబట్టింది. పాలమూరు--రంగారెడ్డి పథకం 90 శాతం పూర్తయిందన్న బీఆర్ఎస్ ప్రచారం అవాస్తవం.కేవలం పంప్‌హౌస్‌లను నిర్మిస్తే ఎత్తిపోతల పథకం పూర్తయినట్లు కాదు. పా లమూరు- కాలువలు, పంపిణీ వ్యవస్థ, భూసేకరణ, పునరావాస పనులు అసంపూర్తిగా ఉన్నాయి. చట్టబద్ధ అనుమతులు, మిగిలిన నిర్మాణాలు పూర్తిచేసి పాల మూరుఊ వినియోగంలోకి తె స్తాం. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ ప్రాధాన్య క్ర మంలో పూర్తిచేస్తాం. కాలువల మరమ్మతులు, పంపింగ్ వ్యవస్థల పునరుద్ధరణను వేగవంతం చేస్తున్నాం. అందుబాటులో ఉ న్న ప్రతి నీటి చుక్కను సమర్థంగా వినియోగిస్తాం.నిలిచిన పంటల రక్షణతోపాటు యా సంగి అవసరాలకు ప్రణాళిక సిద్ధం చేస్తు న్నాం. ఎల్ నినోను ఆపలేకపోయినా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం సిద్ధం గా ఉంది. రైతుల పంటలు, ప్రజల తాగునీరు, రాష్ట్ర జలహక్కుల పరిరక్షణే మా లక్ష్యం' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పే ర్కొన్నారు. సీతారామ-, నాగార్జునసాగర్ లింక్ కెనాల్‌ను పరిశీలిస్తామని.. భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్‌పైన ప్రత్యేక దృష్టి పెడతామని మంత్రి చెప్పారు. తుమ్మిడిహెట్టిపై కేంద్రాన్ని బీజేపీ నేతలు కదిలించాలి..

బీఆర్ఎస్ పాలనలో సాగునీటి రంగం భ్రష్టుపట్టిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. మహారాష్ట్రతో అంగీకారం సాధించే బాధ్యత కేంద్రానిదేనని మంత్రి తెలిపారు. తుమ్మిడిహెట్టి ఉత్తర తెలంగాణ రై తాంగ జల స్వప్నమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత--చేవెళ్లను వదిలేసి చారిత్రక తప్పిదం చేసిందని మంత్రి మండిపడ్డారు. రూ.2 వేల కోట్ల పనుల తర్వాత ప్రా జెక్టును మేడిగడ్డకు మార్చారని తెలిపారు. రీ-ఇంజినీరింగ్‌తో కాళేశ్వరం గుండెకాయను కూల్చేశారని, రూ.38 వేల కోట్ల పథకాన్ని లక్ష కోట్ల అప్పుగా మార్చారని మండిపడ్డారు.'కాళేశ్వరం రుణాలకు ఏటా రూ.1,5-16 వేల కోట్లు చెల్లిస్తున్నాం. మేడిగడ్డ కుంగడం డిజైన్, నిర్మాణ వైఫల్యానికి నిదర్శనం. మేడిగడ్డ-,అన్నారం, -సుందిళ్ల పరస్పర ఆధారిత వ్యవస్థ. బ్యారేజీల్లో నీరు నిల్వ చేయకుండా పంపింగ్ సాధ్యం కాదు. కాళేశ్వరం సమస్య చిన్న మరమ్మతుతో పరిష్కారమయ్యేది కాదు. ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ సూచనలతోనే పునరుద్ధరణ. ఐఐటీ బాంబే-ఏఎఫ్ఆర్‌వై ఆధ్వర్యంలో పునరుద్ధరణ డిజైను. కాళేశ్వరం ప్రజల సొత్తు.. రాజకీయ కక్షకు తావులేదు.

45 గజాల్లో జీ+4..

ఒరిగేదాకా అధికారులకు కనిపించలేదా?



- గచ్చిబౌలి ఎన్టీఆర్‌నగర్‌లో కలకలం.. నివాసితులను ఖాళీ చేయించిన అధికారులు
- ఇరుకు స్థలంలో నాలుగు అంతస్తుల నిర్మాణం.. భవనం ఒకవైపు ఒరగడంతో ఆందోళన
- ముందుజాగ్రత్తగా నివాసితులను బయటకు పంపించిన అధికారులు
- అనుమతులెక్కడ?.. నిర్మాణ సమయంలో పర్యవేక్షణ ఏమైందంటున్న స్థానికులు



సామాన్యుడి అస్త్రం / గచ్చిబౌలి గోపన్న పల్లి :

సుమారు నలభై ఐదు గజాల స్థలం.. దానిపై ఏకంగా నాలుగు అంతస్తులు..! ఇప్పుడు ఆ భవనం ఒకవైపు ఒరిగిపోయింది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో అందులో నివసిస్తున్న వారిని అధికారులు హుటాహుటిన ఖాళీ చేయించారు. గచ్చిబౌలి ఎన్టీఆర్‌నగర్‌లో వెలుగుచూసిన ఈ ఘటన స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది.భవనం పక్కకు ఒరిగి ప్రమాదకరంగా కనిపిస్తుండటంతో దాని చుట్టుపక్కల నివసిస్తున్నవారు సైతం ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ భవనం కూలితే పక్కనున్న ఇళ్లు, రాకపోకలు సాగించే వారికి ప్రమాదం వాటిల్లవచ్చనే భయం వ్యక్తమవుతోంది.

60 గజాలు.. నాలుగు అంతస్తులు!

ఈ ఘటనలో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న అంశం భవనం నిర్మించిన స్థల విస్తీర్ణమే. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కేవలం 60 గజాల స్థలంలో నాలుగు అంతస్తుల వరకు నిర్మాణం చేపట్టారు. ఇంత చిన్న స్థలంలో ఇన్ని అంతస్తులు నిర్మించేందుకు ఎలాంటి అనుమతులు తీసుకున్నారు? మంజూరైన ప్లాన్ ఏమిటి? వాస్తవంగా నిర్మించింది ఏమిటి? అన్న ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.భవనం నిర్మాణ సమయంలో పునాది సామర్థ్యం, నిర్మాణ నాణ్యత, సెట్‌బ్యాక్‌లు, ఇతర భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నది అధికారిక సాంకేతిక పరిశీలనలో తేలాల్సి ఉంది.

ఒరిగిన తర్వాతే అధికారుల దృష్టికి వచ్చిందా?

భవనం ప్రమాదకరంగా మారిన తర్వాత అధికారులు స్పందించి నివాసితులను ఖాళీ చేయించడం తక్షణ భద్రతాపరంగా కీలక చర్య. అయితే నాలుగు అంతస్తుల నిర్మాణం పూర్తయ్యే వరకు సంబంధిత విభాగాల పర్యవేక్షణ ఎలా సాగిందన్న ప్రశ్న స్థానికుల నుంచి వినిపిస్తోంది.నిర్మాణానికి అధికారిక అనుమతి ఉందా? ఉంటే ఎన్ని అంతస్తులకు ఇచ్చారు? మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా అదనపు నిర్మాణం జరిగిందా? అనుమతులు లేకుండా నిర్మిస్తే నిర్మాణ దశలోనే ఎందుకు అడ్డుకోలేకపోయారు? అనే అంశాలను సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

కూలితే పక్కింటి పరిస్థితి ఏంటి?

భవనంలోని వారిని ఖాళీ చేయించడంతో ప్రస్తుతానికి తక్షణ ప్రాణాపాయం తగ్గినప్పటికీ సమస్య అక్కడితో ముగియలేదు. భవనం మరింత ఒరిగినా, కూలిపోయినా చుట్టుపక్కల నిర్మాణాలపై ప్రభావం పడే అవకాశం ఉందా అనే విషయాన్ని నిపుణులు తేల్చాల్సి ఉంది.అందుకే భవనాన్ని స్ట్రక్చరల్ ఇంజినీర్లతో పరిశీలించి, నివాసానికి సురక్షితమా? మరమ్మతులతో నిలబెట్టగలరా? లేక నియంత్రిత పద్ధతిలో తొలగించాల్సిన అవసరం ఉందా? అనే విషయాలపై అధికారులు త్వరగా నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఒక్క భవనంతో సరిపెట్టొద్దు

ఎన్టీఆర్‌నగర్ వంటి ప్రాంతాల్లో ఇరుకు స్థలాల్లో వెలిసిన బహుళ అంతస్తుల నిర్మాణాలపై కూడా ప్రత్యేక తనిఖీలు చేపట్టాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అనుమతులు, మంజూరైన ప్లాన్లు, వాస్తవ నిర్మాణం, భవనాల నిర్మాణ సామర్థ్యాన్ని పరిశీలిస్తే ప్రమాదకర నిర్మాణాలను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.ప్రమాదం జరిగిన తర్వాత నోటీసులు, ఖాళీ చేయింపులతో సరిపెట్టకుండా.. "అసలు 60 గజాల్లో నాలుగు అంతస్తులు ఎలా వచ్చాయి?" అన్న ప్రశ్నకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం చెప్పాలని కోరుతున్నారు.

గోవా నుంచి మియాపూర్‌కు ఎక్టసీ పిల్స్.. మెట్రో వద్ద ఈగల్ వేట!

- ముంబైలో కొనుగోలు.. గోవాలో అమ్మకం.. మిగిలిన సరుకుతో హైదరాబాద్‌కు!
- మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద అనుమానిత డ్రగ్ డీలర్‌ను పట్టుకున్న ఈగల్ బృందం
- 14 ఎక్టసీ పిల్స్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం
- గోవా--ముంబై--హైదరాబాద్ మధ్య డ్రగ్స్ సరఫరా లింకులపై దర్యాప్తు





సామాన్యుడి అస్త్రం / మియాపూర్ :

ముంబైలో డ్రగ్స్ కొనుగోలు.. గోవాలో కొంత విక్రయం.. మిగిలిన సరుకుతో హైదరాబాద్‌లో అడుగుపెట్టగానే ఈగల్ ఫోర్స్‌కు చిక్కాడు. మూడు నగరాల మధ్య సాగుతున్నట్లు అనుమానిస్తున్న డ్రగ్స్ సరఫరా లింకులపై అధికారులు దృష్టి సారించారు. మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తిని ఈగల్ బృందం అదుపులోకి తీసుకుని అతడి వద్ద నుంచి ఎక్టసీ (వీణపీూా) పిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.అరెస్టయిన వ్యక్తిని మిర్యాలగూడకు చెందిన పోల సురేష్ గోపీ (29)గా పోలీసులు గుర్తించారు. అతడి వద్ద నుంచి సుమారు 9 గ్రాముల బరువున్న 14 ఎక్టసీ (వీణపీూా) పిల్స్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

గోవాలో పరిచయం.. ముంబై నుంచి సరఫరా?

పోలీసుల కథనం ప్రకారం సురేష్ గోపీ 2024 జూలై నుంచి గోవాలో రెంటల్ ప్రాపర్టీ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అక్కడ ఉన్న సమయంలోనే మాదకద్రవ్యాల సరఫరా వర్గాలతో పరిచయాలు ఏర్పడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.తొలుత గోవాకు చెందిన 'బాబా' అనే వ్యక్తి నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసేవాడని, ఆ తర్వాత ముంబైకి చెందిన దానిష్ ఆలమ్ అన్సారీ నుంచి డ్రగ్స్ తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తుల పాత్ర, వారి నుంచి మరెవరికి సరఫరా జరిగిందనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

29 పిల్స్ రూ.22,500కు!

పోలీసుల వివరాల ప్రకారం సెప్టెంబర్ 16న గోపీ ముంబై వెళ్లి 29 ఎక్టసీ పిల్స్‌ను రూ.22,500కు కొనుగోలు చేసినట్లు ఆరోపిస్తున్నారు. ఒక్కో పిల్‌కు రూ.750 చొప్పున చెల్లించినట్లు తెలిపారు.
ఆ 29 పిల్స్‌లో 15 పిల్స్‌ను గోవాలో విక్రయించి, మిగిలిన 14 పిల్స్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. వాటిని నగరంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలోనే మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద జూూ+ాజు అధికారులు అతడిని పట్టుకున్నట్లు తెలిపారు.



మియాపూర్‌లో ఎవరికి ఇవ్వాల్సింది?

ఇప్పుడు దర్యాప్తులో కీలకంగా మారింది హైదరాబాద్ లింక్. గోపీ మిగిలిన 14 పిల్స్‌ను నగరానికి ఎందుకు తీసుకొచ్చాడు? మియాపూర్‌లో ఎవరికి విక్రయించాల్సి ఉంది? ముందే కస్టమర్లు ఉన్నారా? లేక మరొక డీలర్‌కు సరఫరా చేయాల్సి ఉందా? అనే అంశాలపై అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.స్వాధీనం చేసుకున్న రెండు మొబైల్ ఫోన్లలోని కాల్ రికార్డులు, సందేశాలు, డిజిటల్ చెల్లింపులు తదితర ఆధారాలను పరిశీలించడం ద్వారా సరఫరా గొలుసులో మరెవరైనా ఉన్నారా అన్న విషయంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

మూడు నగరాల లింకుపై దృష్టి

ఈ కేసులో బయటపడిన ప్రాథమిక వివరాలు గోవా--ముంబై--హైదరాబాద్ మధ్య ఉన్నట్లు అనుమానిస్తున్న డ్రగ్స్ సరఫరా సంబంధాలపై అధికారుల దృష్టిని మళ్లించాయి. అయితే ఇది ఎంత పెద్ద నెట్‌వర్క్, ఇందులో ఇంకా ఎవరెవరు ఉన్నారు, హైదరాబాద్‌లో ఎవరికి సరఫరా జరుగుతోంది అనే అంశాలు తదుపరి దర్యాప్తులో నిర్ధారణ కావాల్సి ఉంది.

ఏపీలో కొలువుల జాతర..
మరో నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం

అగ్నిమాపక శాఖలో 147 డ్రైవర్ ఆపరేటర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్
ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్ట్ తో పాటు రాత పరీక్షను తప్పనిసరి చేస్తూ నిబంధనల మార్పు
ఇప్పటికే ఏపీపీఎస్సీ, పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ల విడుదల



అమరావతి,సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం మరో తీపి కబురు అందించింది. ఏపీ ఫైర్ సర్వీసెస్ (అగ్నిమాపక) శాఖలో 147 డ్రైవర్ ఆపరేటర్ ఉద్యోగాల భర్తీకి రాష్ట్రస్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుప్రాథమిక ప్రకటనను జారీ చేసింది. అయితే ఈసారి నియామక విధానంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. గతంలో కేవలం ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ ఆధారంగా మాత్రమే ఈ ఎంపికలు జరగగా, ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్ట్ (తో పాటు రాత పరీక్షను కూడా తప్పనిసరి చేస్తూ నిబంధనలు సవరించారు.దరఖాస్తుల స్వీకరణ తేదీలు, అర్హతలు, వయోపరిమితి మరియు రాతపరీక్షల విధానంతో కూడిన సమగ్ర నోటిఫికేషన్ షెడ్యూల్‌ను ఎస్ఎల్‌పీఆర్‌బీ త్వరలోనే అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేయనుంది. రాష్ట్రంలో ఇప్పటికే ఏపీపీఎస్సీ ద్వారా 892 ఖాళీలకు, పోలీస్ శాఖలో 2,050 ఉద్యోగాల భర్తీకి ప్రకటనలు వెలువడగా... తాజాగా అగ్నిమాపక శాఖలో మరిన్ని పోస్టులు తోడవడంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి

ఏఐ డీప్‌ఫేక్‌తో మోసాలు..
దేవినేని ఉమలా వీడియో కాల్స్!




ఏఐ టెక్నాలజీతో రాజకీయ నాయకుల వీడియో కాల్స్ సృష్టిస్తున్న భార్గవ్
దేవినేని ఉమలా మాట్లాడి మోసాలకు పాల్పడుతున్న వైనం
తాజాగా విశాఖలో మాజీ సైనికుడి నుంచి రూ.80 వేల వసూలు
గతంలోనూ ఎన్టీఆర్, ఖమ్మం జిల్లాల్లో పలువురిని మోసం చేసిన నిందితుడు
స్థానిక ఎన్నికల వేళ అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక

అమరావతి,సామాన్యుడి అస్త్రం

రాజకీయ నాయకుల ఫొటోలతో ఏఐ డీప్‌ఫేక్ వీడియోలు సృష్టించి, వారు మాట్లాడుతున్నట్లుగా వీడియో కాల్స్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్న కేటుగాడు మళ్లీ తెరపైకి వచ్చాడు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన భార్గవ్ అనే బీటెక్ గ్రాడ్యుయేట్, ఏడాది విరామం తర్వాత మరోసారి మోసాలకు తెరలేపాడు. తాజాగా విశాఖపట్నంలో మాజీ మంత్రి దేవినేని ఉమ ఫొటోను డీపీగా పెట్టుకుని, ఆయనలానే మాట్లాడుతూ ఓ మాజీ సైనికుడికి వీడియో కాల్ చేసి రూ.80 వేలు కాజేశాడు. ఈ ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.గతేడాది కూడా భార్గవ్ ఇదే తరహా మోసాలకు పాల్పడ్డాడు. జడ్పీటీసీ సీటు ఇప్పిస్తానంటూ దేవినేని ఉమలా మాట్లాడి ఎన్టీఆర్ జిల్లాలో ఓ వ్యక్తిని మోసం చేసేందుకు ప్రయత్నించాడు. అంతకుముందు ఖమ్మం, విజయవాడ నగరాల్లోని టీడీపీ నేతలకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేశాడు. సాంకేతిక పరిజ్ఞానంపై ఉన్న పట్టుతో పోలీసులకు చిక్కకుండా జాగ్రత్తపడుతున్నాడు.నేరం చేసిన తర్వాత కొంతకాలం పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం, పోలీసులు తనను మరిచిపోయారనుకున్నాక మళ్లీ మోసాలకు పాల్పడటం భార్గవ్ పద్ధతి. డబ్బుల లావాదేవీల కోసం ఇతరుల బ్యాంకు ఖాతాలను వాడుతూ పోలీసులను తప్పుదోవ పట్టిస్తున్నాడు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, టికెట్ ఆశించే అభ్యర్థులు ఇలాంటి మోసపూరిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎవరైనా నాయకులు వీడియో కాల్ చేసి డబ్బు అడిగితే, ఒకటికి రెండుసార్లు నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని సూచిస్తున్నారు.

దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్..
రూ.15 వేల కోట్ల పెట్టుబడి!

దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్
ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వ ఎంవోయూ
ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడి
45 వేల మందికి ఉపాధి అవకాశాలు
ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల సామర్థ్యం



అమరావతి,సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్‌లో షిప్‌బిల్డింగ్ రంగానికి భారీ ఊతం లభించనుంది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు చేసేందుకు 'మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్' (ఎండీఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సచివాలయంలో ఎండీఎల్, 'నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్-ఏపీ' (ఎన్ఎస్‌హెచ్ఐపీ-ఏపీ) మధ్య ఎంవోయూ జరిగింది.వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుపై ఎండీఎల్ సుమారు రూ.15 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసులు, అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యంతో ఏర్పాటు కానుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, భారీ ప్రత్యేక నౌకలను ఇక్కడ నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్‌లో సామర్థ్యాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంటుంది.దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా

అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం.. ఏపీలో వర్షాలు



ఉత్తర అండమాన్ వద్ద ఏర్పడనున్న అల్పపీడనం
ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరం వైపు కదిలే అవకాశం
శనివారం 16 జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాల సూచన
మిగతా జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడే ఛాన్స్
ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక

అమరావతి,సామాన్యుడి అస్త్రం

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని, దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఉత్తర అండమాన్ పరిసరాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం రేపు (సెప్టెంబరు 19) సాయంత్రం నాటికి అల్పపీడనంగా మారే సూచనలున్నాయని ఏపీఎస్డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.ఈ అల్పపీడనం క్రమంగా బలపడి, రానున్న మూడు నాలుగు రోజుల్లో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల వైపు పయనించే అవకాశం ఉందని ఆయన వివరించారు. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయని అంచనా వేస్తున్నారు.శనివారం రోజున మన్యం, అల్లూరి, పోలవరం, కాకినాడ, తూర్పుగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. మిగిలిన జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొంది.ఈ నేపథ్యంలో, వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశువుల కాపరులు చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని హెచ్చరించింది.

ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

నిమ్మకూరులో ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం
10 రెసిడెన్షియల్ స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం
విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి
సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం

అమరావతి,సామాన్యుడి అస్త్రం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలను (ఏపీఆర్ఎస్) ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (ఆర్ఈఐఎస్) 59వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, ప్రతిభావంతులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి" అని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తొలిసారిగా పత్రికా ప్రకటనల ద్వారా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన వారిలో 27 మంది ఐఏఎస్‌లు, 20 మంది ఐపీఎస్‌లు, 13 మంది ఐఆర్ఎస్‌లు, నలుగురు ఐఎఫ్ఎస్‌లతో పాటు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అధికారులు వివరించగా, మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

కీలక నిర్ణయాలు ఇవే..

టెక్నాలజీలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని, అన్ని స్కూళ్లలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ఏపీఆర్ విద్యాసంస్థలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి. కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో 6 రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా సమావేశం ఆమోదముద్ర వేసింది.

సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి

సిబ్బంది సంక్షేమానికి సంబంధించి కూడా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీ గౌరవ వేతనాలను ఇతర సొసైటీలతో సమానంగా పెంచడంతో పాటు, పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అంగీకరించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాలకు స్టాఫింగ్ ప్యాట్రన్‌కు ఆమోదం తెలిపారు.అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో శాశ్వత భవనాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.

టీటీడీ నెయ్యి కల్తీ కేసు.. మరో కీలక నిందితుడిని అరెస్ట్ చేసిన ఈడీ



టీటీడీ నెయ్యి కల్తీ కేసులో మరో కీలక అరెస్ట్
సుకృతి ఫుడ్స్ ప్రమోటర్ కైలాష్ చంద్ మంగ్లాను అదుపులోకి తీసుకున్న ఈడీ
రూ. 230 కోట్ల మేర కల్తీ నెయ్యి సరఫరా చేసినట్టు గుర్తింపు
పామాయిల్, రసాయనాలతో నెయ్యి తయారు చేసి మోసం చేసినట్టు ఆరోపణ
ఇప్పటికే ఇదే కేసులో ప్రధాన నిందితుడు విపిన్ జైన్ అరెస్ట్

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నెయ్యి కల్తీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసుతో సంబంధం ఉన్న సుకృతి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రమోటర్ కైలాష్ చంద్ మంగ్లాను హైదరాబాద్ ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఆయనను అదుపులోకి తీసుకున్న అధికారులు, అనంతరం విశాఖపట్నంలోని పీఎంఎల్ఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం నిందితుడికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది.టీటీడీకి సరఫరా చేసే నెయ్యిలో భారీస్థాయిలో కల్తీ జరిగిందనే ఆరోపణలతో తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పామాయిల్, పామోలిన్, ఇతర రసాయనాలు కలిపి తయారు చేసిన నకిలీ నెయ్యిని, “అగ్‌మార్క్ స్పెషల్ గ్రేడ్ ఆవు నెయ్యి”గా నమ్మబలుకుతూ టీటీడీకి సరఫరా చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు రూ. 230 కోట్ల విలువైన కల్తీ నెయ్యిని నిందితులు సరఫరా చేసినట్లు ఈడీ గుర్తించింది. ఇందులో రూ. 96 కోట్ల విలువైన కల్తీ నెయ్యిని కైలాష్ చంద్ మంగ్లా తన ఫ్యాక్టరీలో తయారు చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు.ఈ కుంభకోణంలో కైలాష్ చంద్ సహా కుట్రదారుడిగా వ్యవహరించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. శ్రీ వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్, మల్‌గంగా మిల్క్ అండ్ ఆగ్రో ప్రొడక్ట్స్ వంటి సంస్థల పేర్లతో ఆయన కల్తీ నెయ్యిని సరఫరా చేసినట్లు గుర్తించారు. కల్తీని కప్పిపుచ్చేందుకు, అసలైన ఆవు నెయ్యిని ఉత్పత్తి చేసినట్లుగా తప్పుడు రికార్డులను సృష్టించినట్లు ఈడీ పేర్కొంది. ఇదే కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న విపిన్ జైన్‌ను ఈడీ అధికారులు గతంలోనే అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

ఎల్‌నినో ఎదరొచ్చినా... ఎదురొడ్డి నిలుస్తాం



హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

శాసనసభలో ఎల్‌నినోపై చేపట్టిన స్వల్పకాలిక చర్చను మంత్రి ఉత్తమ్ ప్రారంభిస్తూ క్షేత్రస్థాయి వాస్తవాలను సభ ముందుంచారు. దేశంలో నైరుతి రుతుపవనాల గమనాన్ని ఎల్‌నినో తీవ్రంగా దెబ్బతీసిందని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు తాండవిస్తున్నాయని వివరించారు.

అన్నదాతల ఇక్కట్లు -- శాస్త్రవేత్తల హెచ్చరిక:

వర్షాలు మొహం చాటడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత అనుభవాలు, అంతర్జాతీయ వాతావరణ శాస్త్రవేత్తల నివేదికల ప్రకారం ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్నప్పుడు కరవు రక్కసి కోరలు చాచడం సహజమని పేర్కొన్నారు.రాష్ట్రంలో వర్షాలు లేక రైతులు(ఖీుతీఎవతీం) ఇబ్బందులు పడుతున్నారని, దేశంలో ఎల్ నినో ప్రభావం నైరుతి రుతుపవనాలపై ఉందని ఉత్తమ్ తెలిపారు. ఎల్ నినో సమయంలో కరువు ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని, దీనిని సమర్థంగా ఎదుర్కొనేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎల్ నినో గురించి తెలియగానే రైతులను హెచ్చరించి, ఏ పంటలు వేస్తే బాగుంటుందో తెలియజేశామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. గతేడాది ఇదే సమయానికి 153 టీఎంసీలు శ్రీశైలంలో ఉన్నాయని, ఈ ఏడాది కేవలం 61 టీఎంసీలు, నాగార్జునసాగర్ లో గతేడాది 174 టీఎంసీలు ఉంటే ఇప్పుడు 44 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని మంత్రి వ్యాఖ్యానించారు. శ్రీరామ్ సాగర్ లో గతేడాదితో పోలీస్తే 34 టీఎంసీలు తక్కువగా ఉందన్నారు.

ప్రభుత్వ సన్నద్ధత:

సంక్షోభం ఎంతటిదైనా వెనుకంజ వేసే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు. తాగునీరు, సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు సహకరించండి.. కేంద్ర మంత్రిని కోరిన సీఎం రేవంత్

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. పీఎమ్ఏవై-జీ పథకంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రానికి 2 లక్షల ఇళ్లను కేటాయించిన సందర్భంగా కేంద్ర మంత్రికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం



కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. పీఎమ్ఏవై-జీ(ఖీుహీఎ-+) పథకంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రానికి 2 లక్షల ఇళ్లను కేటాయించిన సందర్భంగా కేంద్ర మంత్రికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని గత జూలైలో కేంద్ర మంత్రికి ఢిల్లీలో రేవంత్ వినతిపత్రం అందించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర డిమాండ్‌కు అనుగుణంగా మిగిలిన 9.56 లక్ష ఇళ్లను కేటాయించాలని ఈ సందర్భంగా శివరాజ్ సింగ్‌ను కోరారు. అలాగే రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై వివరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని తెలిపారు.ఎల్‌నినో నేపథ్యంలో తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. వ్యవసాయ రంగంలో ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులకు ప్రోత్సహిస్తున్నామని వివరించారు.250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్స్, వెజిటెబుల్ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పంట మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి సహకరించాలని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఫ్యూచర్ సిటీలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



ప్రపంచం చూపు ఇప్పుడు హైదరాబాద్ వైపే ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పెట్టుబడులు, వ్యాపారాలకే కాదని.. నాలెడ్జ్, స్కిల్స్, టాలెంట్, ఇన్నోవేషన్‌కు హైదరాబాద్ హబ్‌గా ఉందని పేర్కొన్నారు.

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

ప్రపంచం చూపు ఇప్పుడు హైదరాబాద్ వైపే ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డివ్యాఖ్యానించారు. పెట్టుబడులు, వ్యాపారాలకే కాదని.. నాలెడ్జ్, స్కిల్స్, టాలెంట్, ఇన్నోవేషన్‌కు హైదరాబాద్ హబ్‌గా ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్(శ) వేదికగా సీఎం పోస్టు పెట్టారు. డిసెంబర్ నుంచి హైదరాబాద్‌లో హార్వర్డ్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ సమ్మిట్ జరగనుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే ఖఖ బిజినెస్ స్కూల్స్, యూనివర్సిటీల ప్రతినిధులతో కీలక భేటీ అవుతామని తెలిపారు. వీఱ, ్రాబతీఽబవ, ఖఅఱజవతీంఱ్ఱఎ శీట ాశీఅఽశీఅ, ఎఱతీస్త్రఅఅఱ్ఱు ఽవఎష్ట్ర, చీశీతీష్ట్రఖర్‌వతీఅతో భాగస్వామ్యాలపై చర్చలు జరుగుతాయని వివరించారు.ఫ్యూచర్ సిటీలో వరల్డ్ క్లాస్ ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, గ్లోబల్ కంపెనీలు, అత్యాధునిక పరిశోధనలకు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఇండస్ట్రీ -- అకాడెమియా భాగస్వామ్యాలతో గ్లోబల్ టాలెంట్‌కు వేదికగా తెలంగాణ మారతుందని వివరించారు. ప్రపంచం వచ్చి నేర్చుకునే.. ఇన్నోవేట్ చేసే.. ఇన్వెస్ట్ చేసే రాష్ట్రంగా తెలంగాణ మారుతుందని తెలిపారు. 2034 నాటికి వి1 ట్రిలియన్.. 2047 నాటికి వి3 ట్రిలియన్ సాధించడం తెలంగాణ టార్గెట్ అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

భద్రాద్రిలో కరెన్సీ నోట్లతో గణపయ్య..





భద్రాద్రి జిల్లా పాల్వంచలో గణపయ్యకు భారీ అలంకరణ
రూ. 1.45 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకారం
వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం
మచిలీపట్నంకు చెందిన బృందంతో నోట్ల అలంకరణ

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

తెలంగాణవ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో కొలువైన గణపతి విగ్రహం విశేష అలంకరణతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. బాపూజీ నగర్‌లోని గణనాథుడిని ఏకంగా రూ. 1.45 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు.వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం స్వామివారికి ఈ ప్రత్యేక అలంకరణను నిర్వహించారు. వివిధ విలువలు గల కరెన్సీ నోట్లను ఉపయోగించి స్వామివారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో, గణనాథుడు ‘ధనలక్ష్మీ గణపతి’గా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నానికి చెందిన మెహర్ బాబా డెకరేషన్ బృందం తమ నైపుణ్యంతో ఈ అద్భుత అలంకరణను చేపట్టింది.సుమారు కోటిన్నర రూపాయల విలువైన నోట్లతో ధగధగలాడుతున్న ఈ గణపతిని దర్శించుకునేందుకు పాల్వంచతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ అరుదైన అలంకరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో కూడిన పండుగ వాతావరణం సంతరించుకుంది.

ఒకప్పుడు ఇవి పేదల ఆహారం... ఇప్పుడు ఖరీదైన సూపర్ ఫుడ్స్!



ఒకప్పుడు చౌకగా దొరికిన ఆహార పదార్థాలు ఇప్పుడు సూపర్ ఫుడ్స్

ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, మార్కెటింగ్ ప్రభావంతో అమాంతం పెరిగిన ధరలు

రాగులు, జొన్నలు, పప్పులు వంటివి సైతం గౌర్మెట్ ఫుడ్స్ జాబితాలోకి!

ఎముకల సూప్, సార్డైన్ చేపలు వంటివి ఖరీదైన హెల్త్ ఫుడ్స్‌గా ప్రాచుర్యం

సాధారణ ఆహారమే ఇప్పుడు సంపన్నుల డైట్‌లో లగ్జరీగా మారిన వైనం

కాలం మారింది, ఆహారపు అలవాట్లు మారాయి. ఒకప్పుడు పేద, మధ్యతరగతి ప్రజలు పూట గడవడానికి తినే సాధారణ ఆహార పదార్థాలు, ఇప్పుడు 'సూపర్ ఫుడ్స్' అనే ట్యాగ్‌తో లగ్జరీ వస్తువులుగా మారిపోయాయి. ఆరోగ్యంపై పెరిగిన స్పృహ, సోషల్ మీడియా ప్రభావం, గ్లోబల్ మార్కెటింగ్ మాయాజాలం కారణంగా వాటి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో తేలికగా దొరికే ఆహారమే నేడు నగరాల్లోని పెద్ద పెద్ద రెస్టారెంట్లు, హెల్త్ కేఫ్‌లలో ఖరీదైన వంటకంగా మెనూలో దర్శనమిస్తోంది.ఒకప్పుడు మన దేశంలో కరవు ప్రాంతాల్లోని రైతులు, సామాన్యులు ప్రధానంగా రాగులు, జొన్నలు, సజ్జల వంటి చిరుధాన్యాలపై ఆధారపడేవారు. వీటితో చేసిన సంకటి, అంబలి, రొట్టెలు వారి ఆకలి తీర్చేవి. కానీ ఇప్పుడు అవే చిరుధాన్యాలు ఫైబర్, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయని తెలియడంతో గౌర్మెట్ సలాడ్లు, బ్రేక్‌ఫాస్ట్ బౌల్స్‌లో చోటు సంపాదించుకున్నాయి. అలాగే, ప్రతి భారతీయ ఇంటిలోనూ ఉండే పప్పుధాన్యాలు, శనగలు ఇప్పుడు 'ప్లాంట్-బేస్డ్ ప్రోటీన్'కు కేరాఫ్‌గా మారి ఖరీదైన సలాడ్స్‌లో భాగమయ్యాయి. సులభంగా పెరిగే చిలగడదుంప ఒకప్పుడు సామాన్యుడి ఆహారం కాగా, ఇప్పుడు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ ఉన్నాయని ఫిట్‌నెస్ ప్రియులు ఇష్టంగా తింటున్నారు.ఈ మార్పు కేవలం మన దేశానికే పరిమితం కాలేదు. ఒకప్పుడు ఐరోపాలో పశువుల దాణాగా వాడిన ఓట్స్, ఇప్పుడు గుండె ఆరోగ్యానికి మేలు చేసే ఫైబర్ ఉందని తెలియడంతో ప్రపంచవ్యాప్తంగా బ్రేక్‌ఫాస్ట్‌లో భాగమైంది. పెరూ వంటి దేశాల్లోని రైతులు తినే క్వినోవా, ఇప్పుడు సంపూర్ణ ప్రోటీన్ ఉన్న ఆహారంగా అన్నానికి ప్రత్యామ్నాయంగా మారింది. దాని ధర సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. మెక్సికోలో సర్వసాధారణంగా దొరికే అవకాడో, నేడు 'వెల్‌నెస్ కల్చర్'కు చిహ్నంగా, అత్యంత ఖరీదైన పండ్లలో ఒకటిగా నిలిచింది.ఇవే కాకుండా, ఒకప్పుడు ఆహారాన్ని వృథా చేయకుండా మిగిలిన ఎముకలతో తయారుచేసే 'బోన్ బ్రాత్' (ఎముకల సూప్) ఇప్పుడు కీళ్లు, చర్మ ఆరోగ్యానికి మంచిదని ప్రీమియం హెల్త్ డ్రింక్‌గా అమ్ముడవుతోంది. చౌకగా దొరికే సార్డైన్ చేపలు ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ కోసం ఖరీదైనవిగా మారాయి. ఫ్రిజ్‌లు లేని కాలంలో ఆహారాన్ని నిల్వ చేసుకునేందుకు వాడిన పులియబెట్టే పద్ధతి (పెరుగు, కిమ్చి) ద్వారా తయారైన పదార్థాలు, ఇప్పుడు గట్ హెల్త్ (పేగుల ఆరోగ్యం) కోసం ప్రీమియం ఉత్పత్తులుగా అమ్ముడవుతున్నాయి. మొత్తంమీద, తరతరాలుగా మన పూర్వీకులు తింటూ వచ్చిన పోషకాహారం విలువను మనం ఆలస్యంగా గుర్తించాం. ఆరోగ్యంపై పెరిగిన అవగాహన మంచిదే అయినా, అదే సమయంలో మార్కెటింగ్ వ్యూహాల వల్ల ఒకప్పటి చౌక ఆహారం నేడు సంపన్నుల డైట్ చార్ట్‌కు పరిమితం కావడం గమనార్హం.

మనం రోజూ ఉపయోగించే ఈ 6 వస్తువులు క్యాన్సర్ కారకాలు అని తెలుసా?



ఇంట్లో రోజూ వాడే కొన్ని వస్తువులతో క్యాన్సర్ ముప్పు

ప్లాస్టిక్ డబ్బాలు, నాన్‌స్టిక్ ప్యాన్‌ల వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి

వాడిన నూనెను మళ్లీ మళ్లీ వేడి చేయడం అత్యంత ప్రమాదకరం

దీర్ఘకాలం పాటు తప్పుగా వాడటం వల్లే సమస్యలని నిపుణుల వెల్లడి

గాజు, స్టీల్ పాత్రల వాడకం సురక్షితమని వైద్యుల సూచన

మనం రోజూ ఇంట్లో వాడే కొన్ని వస్తువులు దీర్ఘకాలంలో మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, క్యాన్సర్ వంటి వ్యాధులకు కూడా కారణం కావచ్చని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని ఒకసారి వాడినంత మాత్రాన ప్రమాదం లేకపోయినా, పదేపదే తప్పుగా ఉపయోగించడం వల్లే అసలు సమస్య మొదలవుతుందని స్పష్టం చేస్తున్నారు. 'మనీకంట్రోల్' కథనం ప్రకారం... మన ఇళ్లలో సాధారణంగా వాడే ఆరు వస్తువులతో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

1. ప్లాస్టిక్ డబ్బాలు, బాటిళ్లు: ప్లాస్టిక్ డబ్బాలలో వేడి ఆహారాన్ని నిల్వ చేయడం లేదా మైక్రోవేవ్‌లో వేడి చేయడం వల్ల బీపీఏ (ద్రీఊ) వంటి హానికర రసాయనాలు, మైక్రోప్లాస్టిక్‌లు ఆహారంలో కలుస్తాయి. అదేవిధంగా, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను ఎండలో ఉంచడం, ఎక్కువసార్లు వాడటం కూడా ఆరోగ్యానికి మంచిది కాదు.

2. నాన్‌స్టిక్ ప్యాన్‌లు: నాన్‌స్టిక్ ప్యాన్‌లను అధిక వేడి మీద వాడినప్పుడు లేదా వాటిపై గీతలు పడినప్పుడు హానికరమైన కణాలు విడుదలవుతాయి. ముఖ్యంగా పాతతరం ప్యాన్‌లలో వాడే పీఎఫ్ఏఎస్ (గ్రఖీఊ) రసాయనాలు ప్రమాదకరమైనవి.

3. అల్యూమినియం ఫాయిల్: పుల్లటి లేదా ఆమ్ల గుణం ఉన్న ఆహార పదార్థాలను అల్యూమినియం ఫాయిల్‌లో ఎక్కువసేపు చుట్టి ఉంచడం వల్ల అల్యూమినియం ఆహారంలోకి చేరే ప్రమాదం ఉంది.

మంచి ఆహారమే కదా అని అన్నీ తింటున్నారా? ఈ జబ్బులుంటే ప్రమాదమే!

సమతుల్య ఆహారం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం

అయితే వ్యాధిని బట్టి ఆహార నియమాలు మారతాయి

డయాబెటిస్, బీపీ ఉన్నవారు కొన్ని పదార్థాలు తినకూడదు

కిడ్నీ రాళ్లు, ఫ్యాటీ లివర్ ఉంటే ప్రత్యేక డైట్ అవసరం

సరైన ఆహార ఎంపికతోనే వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చు



సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల్య ఆహారం పునాది లాంటిదని అందరికీ తెలుసు. అయితే, మనం తీసుకునే ప్రతి ఆహారం అందరిపైనా ఒకే రకమైన ప్రభావం చూపదు. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు, ఆరోగ్యకరమైనవిగా భావించే కొన్ని పదార్థాలు కూడా హాని కలిగించవచ్చు. వ్యాధిని బట్టి ఆహార నియమాలను జాగ్రత్తగా పాటించడం చికిత్సలో ఒక కీలకమైన భాగంగా వైద్యులు సూచిస్తున్నారు. సరైన ఆహారాన్ని ఎంచుకోవడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించుకోవచ్చు.ముఖ్యంగా మధుమేహం, అధిక రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులతో బాధపడేవారు చాలా అప్రమత్తంగా ఉండాలి. మధుమేహం ఉన్నవారు స్వీట్లు, చక్కెర పానీయాలు, మైదా ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ కారణంగా ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను వేగంగా పెంచుతాయి. అలాగే, అధిక రక్తపోటు బాధితులు ఉప్పు, ప్యాకేజ్డ్ స్నాక్స్, ఊరగాయలు వంటి సోడియం అధికంగా ఉండే పదార్థాలను మానుకోవాలి. లేదంటే శరీరంలో నీరు నిల్వ ఉండి రక్తపోటు మరింత పెరిగే ప్రమాదం ఉంది.గుండె జబ్బులు ఉన్నవారు డీప్ ఫ్రైడ్ ఫుడ్స్, ప్రాసెస్ చేసిన మాంసం, బేకరీ పదార్థాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. ఇవి చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్)ను పెంచి, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతాయి. ఇక కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు పాలకూర, రాగి, జీడిపప్పు, డార్క్ చాక్లెట్ వంటివి తినకపోవడమే మంచిది. వీటిలో ఉండే ఆక్సలేట్లు, కాల్షియంతో కలిసి రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతాయి.గౌట్ సమస్యతో బాధపడేవారు రెడ్ మీట్, కొన్ని రకాల సముద్ర చేపలు, మద్యానికి దూరంగా ఉండాలి. వీటిలోని ప్యూరిన్లు శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని పెంచి కీళ్ల నొప్పులు, వాపులకు దారితీస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు చక్కెర పానీయాలు, జంక్ ఫుడ్, మద్యపానాన్ని పూర్తిగా మానుకోవాలి. ఇవి కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని ప్రోత్సహిస్తాయి. గ్యాస్ట్రిక్, యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నవారు కారం, మసాలాలు, కాఫీ వంటివి తగ్గిస్తే ఉపశమనం లభిస్తుంది. హైపోథైరాయిడిజం సమస్య ఉన్నవారు గోయిట్రోజెన్లు ఉండే క్యాబేజీ, క్యాలీఫ్లవర్ వంటి ఆహారాలను వైద్యుల సలహా మేరకు పరిమితంగా తీసుకోవాలి. ఇవి థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిపై ప్రభావం చూపవచ్చు.కాబట్టి, ఆహారం విషయంలో మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి ఏది తినాలో, ఏది తినకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతుంటే, వైద్యులు లేదా డైటీషియన్ సలహా మేరకు ఆహార ప్రణాళికను రూపొందించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

భోజనం తర్వాత 15 నిమిషాలు...

మీ ఆరోగ్యాన్ని మార్చే కీలక సమయం!



భోజనం తర్వాత మొదటి 15 నిమిషాలు ఆరోగ్యానికి చాలా ముఖ్యం

తిన్న వెంటనే కొద్దిసేపు నడవడం వల్ల అదుపులో రక్తంలో చక్కెర స్థాయులు

భారత్‌లో 10 కోట్లకు పైగా మధుమేహులు ఉన్నారని చెబుతున్న నివేదికలు

జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపే తిన్న వెంటనే పడుకోవడం, ఒత్తిడికి గురికావడం వంటివి

ఈ చిన్న మార్పులతో దీర్ఘకాలికంగా జీవక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చంటున్న నిపుణులు

చాలా మందికి భోజనం అంటే కేలరీలు, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్ల లెక్క మాత్రమే. కానీ, మనం తిన్న తర్వాత ఏం చేస్తామన్నది కూడా ఆరోగ్యంపై అంతే ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా భోజనం చేసిన తర్వాత మొదటి 15 నిమిషాలు మన జీవక్రియ ఆరోగ్యానికి అత్యంత కీలకమైన సమయం. ఈ సమయంలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరగడం మొదలవుతుంది, జీర్ణక్రియ చురుగ్గా మారుతుంది. ఈ తరుణంలో కొన్ని చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా దీర్ఘకాలంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.ప్రస్తుతం మన దేశం ప్రపంచంలోనే అత్యధిక మధుమేహ బాధితులు ఉన్న దేశాల్లో ఒకటిగా నిలుస్తోంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ ప్రకారం భారత్‌లో 10 కోట్లకు పైగా ప్రజలు మధుమేహంతో బాధపడుతున్నారు. మరో కోట్లాది మంది ప్రీ-డయాబెటిస్ దశలో లేదా వ్యాధి నిర్ధారణ కాకుండానే జీవిస్తున్నారు. భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగడం అనేది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచడమే కాకుండా, దీర్ఘకాలికంగా ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

భోజనం తర్వాత ఏం చేయాలి?

ఆహారం తిన్న తర్వాత మన శరీరం స్పందించే తీరు మనం తీసుకునే ఆహారంపైనే కాకుండా ఆ తర్వాత మనం చేసే పనులపై కూడా ఆధారపడి ఉంటుంది. కొన్ని అలవాట్లు గ్లూకోజ్ వినియోగాన్ని, జీర్ణక్రియను మెరుగుపరిస్తే, మరికొన్ని అసౌకర్యాన్ని కలిగిస్తాయి. నిపుణులు సూచిస్తున్న కొన్ని సులభమైన అలవాట్లు ఇవే:

1. చిన్నపాటి నడక:

భోజనం చేసిన వెంటనే 10 నుంచి 15 నిమిషాల పాటు నెమ్మదిగా నడవడం ఎంతో మేలు చేస్తుంది. తేలికపాటి నడక వల్ల కండరాలు రక్తంలోని గ్లూకోజ్‌ను వేగంగా గ్రహిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగకుండా అదుపులో ఉంటాయి. ముఖ్యంగా డయాబెటిస్, ఇన్సులిన్ రెసిస్టెన్స్, ఊబకాయం వంటి సమస్యలు ఉన్నవారికి ఇది చాలా ప్రయోజనకరం. అయితే, తిన్న వెంటనే పరుగెత్తడం లేదా తీవ్రమైన వ్యాయామాలు చేయడం మంచిది కాదు. ఎందుకంటే అది జీర్ణవ్యవస్థ నుంచి కండరాలకు రక్త ప్రసరణను మళ్లించి, కడుపు నొప్పి లేదా వికారం వంటి సమస్యలకు దారితీయవచ్చు.

2. నిటారుగా కూర్చోవడం:

తిన్న వెంటనే పడుకోవడం లేదా వాలిపోవడం చాలా మందికి ఉండే అలవాటు. కానీ ఇది అత్యంత ప్రమాదకరం. ఇలా చేయడం వల్ల యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట, ఆహారం పైకి తన్నడం వంటి సమస్యలు వస్తాయి. నిటారుగా కూర్చోవడం ద్వారా గురుత్వాకర్షణ శక్తి వల్ల ఆహారం జీర్ణవ్యవస్థలో సజావుగా కిందికి వెళ్తుంది.

3. మితంగా నీరు, ఒత్తిడికి దూరం:

భోజనం తర్వాత నీరు తాగడం జీర్ణక్రియకు సహాయపడుతుంది. అయితే, ఒకేసారి అతిగా నీరు తాగడం వల్ల జీర్ణరసాలు పలుచబడి జీర్ణక్రియ నెమ్మదించే అవకాశం ఉంది. దాహాన్ని బట్టి మితంగా నీరు తాగడం ఉత్తమం. అలాగే, తిన్న వెంటనే పని ఒత్తిడికి గురికావడం లేదా స్క్రీన్ చూడటం వంటివి ఒత్తిడి హార్మోన్లను పెంచుతాయి. ఇవి పరోక్షంగా గ్లూకోజ్ నియంత్రణపై ప్రభావం చూపుతాయి. కాబట్టి, భోజనం తర్వాత కొద్దిసేపు ప్రశాంతంగా గడపడం మంచిది.ఈ చిన్న మార్పులు టైప్ 2 డయాబెటిస్, ప్రీ-డయాబెటిస్, ఊబకాయం, పీసీఓఎస్ వంటి సమస్యలతో బాధపడేవారికి మరింత ముఖ్యం. భోజనం తర్వాత పదేపదే పెరిగే చక్కెర స్థాయిలు దీర్ఘకాలంలో రక్తనాళాలు, నరాలు, మూత్రపిండాలు, కళ్లు, గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ సులభమైన అలవాట్లకు ప్రత్యేక పరికరాలు, అదనపు ఖర్చు లేదా ఎక్కువ సమయం అవసరం లేదు. ప్రతిరోజూ అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం తర్వాత వీటిని పాటించడం ద్వారా జీవక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుని, దీర్ఘకాలికంగా ఆరోగ్యంగా జీవించవచ్చు.

ఉదయం నిద్రలేవగానే నీళ్లు ఎందుకు తాగాలి?

ఉదయం నిద్రలేవగానే చాలామందికి ముందుగా టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగడం కంటే ఒక గ్లాసు నీరు తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.శరీరానికి తక్షణ శక్తి అందుతుందిరాత్రంతా నీరు తాగకుండా ఉండటం వల్ల ఉదయం కొంత నీరసం లేదా అలసటగా అనిపించవచ్చు. నిద్రలేవగానే ఒక గ్లాసు నీరు తాగితే శరీరానికి తేమ అందడంతో పాటు ఉత్సాహంగా అనిపిస్తుంది.

జీర్ణక్రియకు తోడ్పడుతుంది

ఉదయం నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ చురుకుగా పనిచేయడం ప్రారంభిస్తుంది. దీంతో ఆహారం సులభంగా జీర్ణమయ్యే అవకాశం ఉంటుంది.

బరువు నియంత్రణ

ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల కడుపు నిండిన భావన కలగవచ్చు. దీంతో ఆహారం తక్కువగా తీసుకునేందుకు అవకాశముంటుంది. అలాగే శరీర జీవక్రియకు కూడా కొంత మేలు చేస్తుంది. అయితే బరువు తగ్గాలంటే ఆహార నియంత్రణ, వ్యాయామం కూడా తప్పనిసరి.

“మగవాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుండు”

“మగవాళ్లకు కూడా నెలసరి (పీరియడ్స్) వస్తే ఎంత బాగుండు! కనీసం అప్పుడైనా మా కాంట్రాక్టులలో అధికారికంగా ‘పీరియడ్స్ సెలవులు’ అని రాసేవారేమో” అంటూ ప్రముఖ నటి శ్రుతి హాసన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. మహిళలు ముఖ్యంగా సినీ రంగంలో పనిచేసే వారు పీరియడ్స్ సమయంలో ఎదుర్కొనే శారీరక, మానసిక ఇబ్బందుల గురించి ఆమె బహిరంగంగా మాట్లాడారు. నటి సోహా అలీ ఖాన్ నిర్వహిస్తున్న ఓ పాడ్‌కాస్ట్‌లో శ్రుతి ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.తాను పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్) అనే ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నానని, దీనివల్ల పీరియడ్స్ సమయంలో తీవ్రమైన నొప్పిని ఎదుర్కొంటానని ఆమె వెల్లడించారు. కెరీర్ తొలినాళ్లలో షూటింగ్ సెట్‌లో ఈ నొప్పి గురించి ఎవరితోనూ చెప్పుకోలేకపోయానని గుర్తుచేసుకున్నారు. ఒకవైపు ఈ అంశంపై మాట్లాడటం నిషిద్ధం అని భావించడం, మరోవైపు ఇబ్బందిగా ఉండటంతో మౌనంగా భరించేదాన్నని తెలిపారు. “కొన్ని రోజులు నేను చాలా నీరసంగా కనిపించేదాన్ని. నా ఎనర్జీ లెవెల్స్ పడిపోయేవి. కానీ, దర్శకులు గానీ, ఇతరులు గానీ నాలో ఆ మార్పును గమనించినా అసలు కారణం వారికి తెలిసేది కాదు” అని శ్రుతి వివరించారు.అయితే, ఓ సంఘటన తన ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసిందని శ్రుతి తెలిపారు.



‘ఆయా షేర్’ పాటతో లక్ష జడల అమ్మకం



నేచురల్ స్టార్ నాని తన తదుపరి చిత్రం ‘ప్యారడైజ్’ ప్రమోషన్‌లలో భాగంగా పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రంలోని ‘ఆయా షేర్’ పాట విడుదలైన తర్వాత తన హెయిర్‌స్టైల్‌కు విశేష స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఆ పాట చూసిన తర్వాత ఆన్‌లైన్‌లో ఏకంగా లక్షకు పైగా కృత్రిమ జడలు అమ్ముడయ్యాయని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సినిమా కోసం తాను శారీరకంగా ఎంతో శ్రమించానని, సిక్స్ ప్యాక్ సాధించడంతో పాటు జడలతో కూడిన విభిన్నమైన ఆహార్యంలో కనిపిస్తానని వివరించారు’ప్యారడైజ్’ కేవలం యాక్షన్ చిత్రం మాత్రమే కాదని, ఇందులో హృదయాన్ని హత్తుకునే బలమైన తల్లి-కొడుకు సెంటిమెంట్ కూడా ఉందని నాని స్పష్టం చేశారు. ఈ సినిమాలో సీనియర్ నటుడు మోహన్ బాబు ఒక అద్భుతమైన పాత్రను పోషించారని ఆయన ప్రశంసించారు.

‘గోంధల్’.. ఈసారి భారత్ నుంచి ఆస్కార్ బరిలో మరాఠీ సినిమా



ప్రతిష్టాత్మక 99వ అకాడమీ అవార్డులకు (ఆస్కార్స్) భారత్ తరఫున అధికారిక ఎంట్రీగా మరాఠీ చిత్రం ‘గోంధల్’ ఎంపికైంది. ఉత్తమ అంతర్జాతీయ చిత్రం (బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్) కేటగిరీలో ఈ చిత్రం పోటీపడనుంది. ఈ విషయాన్ని ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఖీఖీ×) శుక్రవారం ముంబైలో అధికారికంగా ప్రకటించింది.సంతోష్ దవాఖర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం, మహారాష్ట్ర సంప్రదాయ జానపద కళారూపమైన ‘గోంధల్’ నేపథ్యంలో తెరకెక్కింది. రాత్రంతా సంగీతం, నృత్యం, పౌరాణిక కథలతో సాగే ఈ ప్రదర్శన ఆధారంగా సినిమాను రూపొందించారు. ఇందులో కిశోర్ కదమ్, ఇషితా దేశ్‌ముఖ్, యోగేశ్ సోహోని వంటి నటులు ప్రధాన పాత్రలు పోషించారు.ఈ ఏడాది ఆస్కార్ ఎంట్రీ కోసం మొత్తం 33 చిత్రాలు పోటీపడగా, జ్యూరీ ‘గోంధల్’ చిత్రాన్ని ఎంపిక చేసింది. దిల్జిత్ దోసాంజ్ నటించిన ‘మై వాపస్ ఆవూంగా’, ‘బోర్డర్ 2’, రణ్‌వీర్ సింగ్ నటించిన ‘ధురంధర్’ ఫ్రాంచైజీ వంటి భారీ బడ్జెట్ చిత్రాలు కూడా ఈ రేసులో ఉన్నప్పటికీ, జ్యూరీ మరాఠీ చిత్రానికే మొగ్గు చూపింది.

ఫ్యాన్స్ అత్యుత్సాహంతో ఉక్కిరిబిక్కిరి



గణపతి దర్శనం కోసం రాజకీయ నాయకుడు ఆశిష్ షెలార్ ఇంటికి వెళ్లిన బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్‌కు అభిమానుల నుంచి భారీ స్వాగతం ఎదురైంది. అయితే వారి అత్యుత్సాహం ఆయనను ఓ దశలో కొంత ఇబ్బంది పెట్టింది. బుధవారం రాత్రి వేడుకలు ముగించుకుని బయటకు వచ్చిన సల్మాన్‌ను చూసేందుకు అభిమానులు, ఫొటోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. దీంతో అతడు కారు వరకు వెళ్లడం కష్టంగా మారింది.నుదుటిన తిలకం, క్యాజువల్ దుస్తుల్లో కనిపించిన సల్మాన్.. జనాన్ని పక్కకు జరగాలని కోరాడు. ఓ దశలో చేతులు జోడించి తనకు దారి ఇవ్వాలని అభిమానులను అభ్యర్థించాడు. భద్రతా సిబ్బంది కూడా జనాన్ని అదుపు చేస్తూ అతడిని కారు వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు.


‘రాకా’పై పెరుగుతున్న ఆసక్తి..

అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ ‘రాకా’పై ఆసక్తి మరింత పెరుగుతోంది. సినిమా కథ, పాత్రలకు సంబంధించిన వివరాలను మేకర్స్ ఇప్పటికీ రహస్యంగానే ఉంచుతున్నారు. తాజాగా మరో క్రిప్టిక్ టీజర్‌ను విడుదల చేయడంతో అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది.సన్ పిక్చర్స్ విడుదల చేసిన ఈ వీడియోలో.. “అసాధ్యంగా అనిపించిన దానిని దాటి.. ఊహించడానికి ధైర్యం చేశాం. దాన్ని ఆర్కైవ్ చేయడానికి ధైర్యం చేశాం. రాకా: ఏ గ్లోబల్ ట్రయంఫ్” అంటూ క్యాప్షన్ ఇచ్చారు. అయితే ‘గ్లోబల్ ట్రయంఫ్’ అంటే ఏంటి? సినిమాకు సంబంధించిన ఏ అంశాన్ని ఇది సూచిస్తోంది? అనే విషయాలను మాత్రం వెల్లడించలేదు.ఒకరోజు ముందు మేకర్స్ విడుదల చేసిన ‘37’ అనే సంకేతం కూడా ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు ‘గ్లోబల్ ట్రయంఫ్’ అనే మరో క్లూతో అసలు కథేంటన్న ఆసక్తిని మరింత పెంచారు.‘రాకా’ రెండు కాలాల్లో సాగే కథగా తెలుస్తోంది. ఆధునిక కాలానికి సంబంధించిన కథలో మృణాల్ ఠాకూర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పురాణ వైదిక కాలానికి సంబంధించిన భాగంలో దీపికా పదుకొణె, జాన్వీ కపూర్, రష్మిక మందన్న నటిస్తున్నట్లు సమాచారం. దీపిక ఓ గర్భిణి పాత్రలో



కనిపించనున్నట్లు గతంలో కథనాలు వచ్చాయి. రష్మిక ఆమెకు మార్గదర్శిగా, రక్షకురాలిగా కనిపిస్తారని సమాచారం. జాన్వీ గిరిజన రాణి పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్‌కు తొలి సినిమా. షారుక్ ఖాన్ కూడా అంతర్జాతీయ షెడ్యూల్‌లో కీలక అతిథి పాత్ర కోసం షూటింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం. అయితే ‘37’కు ‘గ్లోబల్ ట్రయంఫ్’కు ఉన్న సంబంధం ఏంటన్నది మాత్రం మేకర్స్ ఇంకా వెల్లడించలేదు.

కత్రినా కైఫ్‌పై ట్రోలింగ్..





బాలీవుడ్ ప్రముఖ నటి కత్రినా కైఫ్ ప్రసవానంతరం బరువు పెరిగారంటూ సోషల్ మీడియా వేదికగా సాగుతున్న విమర్శలు, ట్రోలింగ్‌పై టాలీవుడ్, బాలీవుడ్ నటి సోనారికా భడోరియా తీవ్రస్థాయిలో స్పందించారు. మాతృత్వం పొందిన మహిళల శరీరంలో వచ్చే సహజ సిద్ధమైన మార్పులను ప్రశ్నించడం, వారి రూపాన్ని బట్టి విమర్శించడం అత్యంత విచారకరమని పేర్కొంటూ కత్రినాకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ సామాజిక మాధ్యమాల్లో సుదీర్ఘ పోస్ట్ చేశారు.బిడ్డకు జన్మనివ్వడం అనేది అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అని, ఆ సమయంలో మహిళ శరీరం ఎన్నో మార్పులకు లోనవుతుందని సోనారికా గుర్తుచేశారు. ఒక నటిగా సమాజంలో ఎంతటి గుర్తింపు ఉన్నప్పటికీ, ఆమె ప్రసవం తర్వాత ఎలా కనిపిస్తోంది లేదా ఎంత బరువు పెరిగింది అనే దానికంటే ఒక బిడ్డకు జన్మనివ్వడానికి ఆమె పడిన శ్రమను, గడిపిన నిద్రలేని రాత్రులను అర్థం చేసుకోవడం ముఖ్యమని చెప్పారు. మాతృత్వం కోసం సర్వస్వం త్యాగం చేయాలని కోరుకునే ఈ ప్రపంచం, ప్రసవానంతరం మహిళ శరీరం మారకూడదని ఆశించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.ఈ తరహా ట్రోలింగ్ వల్ల ప్రసవానంతరం మహిళలు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనయ్యే ప్రమాదం ఉందని, నెటిజన్లు కాస్త సున్నితంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ‘జాదుగాడు’, ‘స్పీడున్నోడు’, ‘ఈడోరకం-ఆడోరకం’ వంటి తెలుగు చిత్రాలతో గుర్తింపు పొందిన సోనారికా వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.